# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 36 | గురువారం 06-02-2025 | పేజీలు : 12 | వెల-6




## పవన్ కల్యాణ్ కు అస్వస్థత

### వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న పవన్
### స్పాండిలైటిస్ కూడా బాధపెడుతోందని తెలిపిన డిప్యూటీ సీఎం కార్యాలయం
### రేపటి కేబినెట్ మీటింగ్ కు హాజరు కాకపోయే అవకాశం




ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయ్యారు.

ఆయన వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నారని డిప్యూటీ సీఎం కార్యాలయ అధికారులు ప్రకటించారు. వైరల్ ఫీవర్ తో పాటు స్పాండిలైటిస్ కూడా ఆయనను బాధపెడుతోందని వెల్లడించారు. వైద్యుల సూచన మేరకు విశ్రాంతి తీసుకుంటున్నారని చెప్పారు. అస్వస్థత నేపథ్యంలో రేపు జరిగే కేబినెట్ భేటీకి హాజరుకాకపోవచ్చని తెలుస్తోంది.

మరోవైపు పవన్ తాజా చిత్రం 'హరిహర వీరమల్లు' చివరి షెడ్యూల్ ఈరోజు ప్రారంభమయినట్టు తెలుస్తోంది. అయితే, అనారోగ్య కారణాల నేపథ్యంలో షూటింగ్ లో ఆయన పాల్గొనలేకపోవచ్చు.

## ప్రయాగ్ రాజ్ లో ప్రధాని మోదీ..

ప్రధాని నరేంద్ర మోదీ మహాకుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. ఉదయం ప్రయాగ్ రాజ్ కు చేరుకున్న ప్రధాని.. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తో కలిసి త్రివేణి సంగమానికి వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో సంగం ఘాట్ కు చేరుకున్నారు.


-మిగతా 2లో








# పేదల పేరిట గద్దలకు

### 4.72 లక్షల ఎకరాల్లో ఉల్లంఘనలు
### జగన్ జమానాలో అక్రమాలు నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత జాబితా నుంచి 'అసైన్డ్' తొలగింపు
### నిగ్గు తేల్చిన రెవెన్యూ శాఖ
### అసైన్డ్ చట్టం కింద అక్రమార్కులపై కఠిన చర్యలకు ఆదేశం
### బాధ్యులైన అధికారులపై కూడా
### అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు
### భూములు తిరిగి నిషేధిత జాబితాలోకి
### జిల్లా కలెక్టర్లకు సీసీఎల్ఏ ఆదేశాలు


అమరావతి చీఫ్ బ్యూరో పల్లె వెలుగు



వివరాలు 2లో


పేరు పేదలది.. దండుకున్నదేమో పెద్దలు. నాడు జగన్ ప్రభుత్వంలో అసైన్డ్ భూముల వ్యవహారంలో జరిగింది ఇదే. 20 ఏళ్ల కాలపరిమితి దాటిన అసైన్డ్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి శాశ్వత హక్కులు కల్పిస్తామంటూ జీఓ 596 జారీ చేశారు. దీన్ని అడ్డం పెట్టుకొని 20 ఏళ్ల కాలపరిమితి దాటని భూములకు కూడా హక్కులు కల్పించారు.

నాడు 4.72 లక్షల ఎకరాలను నిబంధనలకు విరుద్ధంగా నిషే?ధిత జాబితా నుంచి తొలగించి హక్కులు కల్పించినట్టు కూటమి ప్రభుత్వం గుర్తించింది. అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేసి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించింది. అక్రమాలకు బాధ్యులైన అధికారులపైనా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.







# కిక్కు లెక్క తేల్చేస్తారు!


వివరాలు 2లో




### జగన్ మద్యం దోపిడీపై 'సిట్' ఏర్పాటు
### సారథిగా బెజవాడ కమిషనర్ రాజశేఖర్‌బాబు
### టీమ్‌లో 'రెడ్' టాస్క్‌ఫోర్స్ ఎస్పీ సుబ్బరాయుడు
### మరో ఐదుగురు పోలీసు అధికారులు కూడా
### అయ్యన్నార్ పర్యవేక్షణ.. ప్రతి శాఖా సిట్‌కు సహకరించాలి
### ఎక్కడైనా సోదాలు చేయొచ్చు.. ఆధారాలూ సీజ్ చేయొచ్చు
### ఎవరినైనా ప్రశ్నించవచ్చు.. అవసరమైతే అరెస్టూ చేయొచ్చు
### పూర్తి అధికారాలు అప్పగింత..
### ప్రతి 15 రోజులకు డీజీపీకి నివేదిక
### గత సెప్టెంబరులో నమోదైన కేసు దర్యాప్తు ఇక వేగవంతం
### రూ.3,113 కోట్ల కమీషన్ల బాగోతాన్ని వెలికితీయనున్న సిట్

## కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ తో మంత్రి నారా లోకేశ్ భేటీ



### ఢిల్లీలోని మంత్రి రాజ్ నాథ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన లోకేశ్
### ఏపీలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని కోరిన మంత్రి
### అప్పుల్లో మునిగిన ఏపీకి కేంద్రం అన్ని విధాల సహకరిస్తూ ఆక్సిజన్ అందిస్తోందని వ్యాఖ్య

కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందరర్భంగా మంత్రి లోకేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆయనకు వివరించారు. ఈ సందరర్భంగా ఏపీలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. డిఫెన్స్ రంగం పరికరాల తయారీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు వస్తున్న నేపథ్యంలో కొన్ని యూనిట్లు ఏపీకి వచ్చేలా సహకరించాలన్నారు.


-మిగతా 2లో

# పేదల పేరిట గద్దలకు

జగన్ ప్రభుత్వంలో అసైన్డ్ భూముల అక్రమాల లెక్క తేలింది. పేదల భూములను పెద్దలు అడ్డగోలుగా కొట్టేశారు. వందలు, వేలు కాదు.. ఏకంగా 4.72 లక్షల ఎకరాలను నిబంధనలకు విరుద్ధంగా జీఓ 596ను ఉల్లంఘించి మరీ నిషే?ధిత జాబితా నుంచి తొలగించి హక్కులు కల్పించారు. రెవెన్యూ శాఖ ఈ మేరకు నిగ్గు తేల్చింది. అందులోనూ ఎన్నికల ముందు.. రోజుల వ్యవధిలోనే 25,284 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ జరగ్గా, ఇందులో 7,827 ఎకరాలు అడ్డగోలుగా చేశారని గుర్తించింది. ఈ అక్రమాలకు పాల్పడినవారిపై ఆంధ్రప్రదేశ్ అసైన్‌మెంట్ చట్టం-1977లోని సెక్షన్ 4 ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. చేజారిపోయిన భూములను తిరిగి కాపాడాలని, వాటిని నిషే?ధిత జాబితాలో చేర్చాలని సూచించింది. అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసి ఒక్కో కేసును నిశితంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. భూ పరిపాలనా ప్రధాన కమిషనర్ (సీసీఎల్‌ఏ) జి. జయలక్ష్మి ఈ మేర కు కలెక్టర్లకు సర్క్యులర్ జారీ చేశారు.

**నాడు ఎన్నో అక్రమాలు** జగన్ ప్రభుత్వంలో జరిగిన భూ అక్రమాలపై కూటమి ప్రభుత్వం విచారణ చేసిన సంగతి తెలిసిందే. డిప్యూటీ కలెక్టర్ల నేత ృత్వంలో అధికారుల కమిటీ 15 లక్షల ఎకరాల భూముల రికార్డులను పునఃపరిశీలన చేసింది. 13,59,805 ఎకరాల అసైన్డ్ భూమిని ఫ్రీ హోల్డ్ చేశారని కమిటీ గుర్తించింది. ఇందులో 4.72 లక్షల ఎకరాలను జీఓ 596ను ఉల్లంఘించి నిషేధిత జాబితా 22(ఏ) నుంచి బయటకు తీశారని లెక్కతేల్చారు. నివేదికల ఆధారంగా అక్రమార్కులపై చర్యలు తీసుకునేందుకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని గత కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు ఆదేశించారు. అయితే సమావేశం ముగిసి రెండు నెలలు దాటినా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయలేదు. భూ అక్రమాలపై శాఖాపరమైన చర్యలు లేవు. దీంతో అక్రమార్కులు మరింతగా రెచ్చిపోతున్నారు. దీనిపై 'టాస్క్ లేదు.. ఫోర్స్ లేదు' శీర్షికన సోమవారం 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించగా దానిపై ప్రభుత్వం స్పందించింది. భూముల అక్రమాలపై విచారణ నివేదికల ఆధారంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ క్రమంలో సీసీఎల్‌ఏ సర్క్యులర్ జారీచేశారు. దానిలోని కీలకాంశాలు...

**అడ్డగోలుగా హక్కులు** జగన్ ప్రభుత్వంలో అసైన్డ్ భూములకు శాశ్వత హక్కులు కల్పించే పేరిట జీఓ 596 జారీ చేశారు. దీన్ని అడ్డం పెట్టుకొని 20 ఏళ్ల కాలపరిమితి దాటని భూములను కూడా నిషేధిత జాబితా నుంచి బయటపడేసి హక్కులు కల్పించారు. ఈ ఉదంతాలపై కూటమి ప్రభుత్వం విచారణ జరిపించింది. డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్, మండల సర్వేయర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లతో కూడిన కమిటీలను ఏర్పాటు చేయించి ఫ్రీహోల్డ్ చేసిన రికార్డులను పునఃపరిశీలన చేయించింది. 13,59,805 ఎకరాలను ఫ్రీహోల్డ్ చేసినట్లు సీసీఎల్‌ఏ సర్క్యులర్‌లో పేర్కొన్నారు. జీఓ 596ను ఉల్లంఘించి 4,72,423 ఎకరాలను నిషేధిత జాబితా నుంచి బయటకు తీశారని వెల్లడించారు.

**మళ్లీ నిషేధిత జాబితాలోకి...** జీఓ 596ను ఉల్లంఘించి ఫ్రీహోల్డ్ చేసిన భూములను సంరక్షించాలని సీసీఎల్‌ఏ ఆదేశించారు. ఆ తర్వాత ఆ భూములను నిషేధిత జాబితా 22(ఏ)లో చేర్చిన తర్వాత నోటిఫై చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ భూముల వివరాలను తిరిగి రెవెన్యూ రికార్డుల్లో, ఆన్ లైన్‌లో తాజాపరచి, జిల్లా రిజిస్ట్రార్‌కు వివరాలను పంపించాలన్నారు. అక్రమార్కులపై కేసులు నమోదు చేయాలని సూచించారు. మండ ల స్థాయిలో తహసీల్దార్లు అక్రమార్కులపై పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది.

**ఆ అధికారులను గుర్తించండి** భూముల అక్రమాల్లో ప్రైవేటు వ్యక్తులతో పాటు రెవెన్యూ అధికారుల పాత్ర ఉంది. చట్టవిరుద్ధంగా జీఓ 596ను ఉల్లంఘించి మరీ లక్షల ఎకరాలను ప్రైవేటుపరం చేయడంలో అధికారుల పాత్రే కీలకం. ఈ నేపథ్యంలో అక్రమాలకు బాధ్యులైన అధికారులను గుర్తించి సీసీఏ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సీసీఎల్‌ఏ జయలక్ష్మి కలెక్టర్లను ఆదేశించారు.

# కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ తో మంత్రి నారా లోకేశ్ భేటీ

గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా తయారుచేసిన రాష్ట్రాన్ని తిరిగి అభివ ృద్ధి పట్టాలు ఎక్కిస్తున్నామని తెలిపారు. కేంద్రం అందించిన సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతి, పోలవరం పనులు సాగుతున్న తీరును రాజ్ నాథ్ కు తెలియజేశారు. ఇక గత పాలకుల అనాలోచిత విధానాలతో రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో మునిగిన రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం ఆక్సిజన్ అందిస్తోందంటూ ఏపీ అభివ ృద్ధికి సహకరిస్తున్నందుకు క ృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఏపీని అభివ ృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా క ృషి చేస్తోందని మంత్రి లోకేశ్ చెప్పారు. కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, ఎంపీలు పాల్గొన్నారు.

# పయాగ్ రాజ్ లో ప్రధాని మోదీ..

ఆ సమయంలో ప్రధానమంత్రి మహాకుంభమేళా ప్రాంతం గురించి సీఎం యోగి నుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. ఆ తర్వాత సంగం ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ చేతిలో రుద్రాక్ష జపమాల పట్టుకుని మంత్రాలు జపిస్తూ సంగమంలో స్నానం ఆచరించారు.

# కిక్కు లెక్క తేల్చేస్తారు!

జగన్ హయాంలో అడ్డగోలుగా సాగిన మద్యం దోపిడీ కుంభకోణంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బ ృందాన్ని (సిట్) నియమించింది. దీనికి విజయవాడ పోలీసు కమిషనర్ ఎస్‌వీ రాజశేఖర్‌బాబు (ఐజీ ర్యాంకు) సారథ్యం వహిస్తారు. ఎర్రచందనం యాంటీ స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ప్రకాశం జిల్లా ప్రాంతీయ విజిలెన్స్-ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కొల్లి శ్రీనివాస్, మంగళగిరిలోని సీఐడీ అదనపు ఎస్పీ ఆర్. శ్రీహరిబాబు, నంద్యాల జిల్లా డోన్ డీఎస్పీ పి.శ్రీనివాస్, సీఐలు కె.శివాజీ, సీహెచ్ నాగశ్రీనివాసను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మద్యం దోపిడీ ప్రత్యేక బ ృందంతో దర్యాప్తు జరిపించాలని రాష్ట్ర విజిలెన్స్-ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ హోదాలో డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఈ నెల 1న ప్రభుత్వానికి నివేదించారు. ఇప్పటికే నిరుడు సెప్టెంబరులో సీఐడీ నమోదు చేసిన కేసు(21/2024) విచారణలో కీలక సమాచారాన్ని రాబట్టిన సర్కారు.. మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి తాజాగా సిట్‌ను నియమిస్తూ జీవో జారీచేసింది. సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ పర్యవేక్షణలో విచారణ జరపాలని.. కేసు దర్యాప్తులో రాష్ట్రంలోని ప్రతి శాఖా సిట్‌కు తగు సహకారం అందించాలని స్పష్టం చేసింది. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత(బీఎన్ఎస్ఎస్)-2023 మేరకు పూర్తి అధికారాలున్న సిట్‌కు సాంకేతికంగా ఎలాంటి సమాచారం కావాలన్నా అందించాలని పేర్కొంది. సిట్‌కు పూర్తి అధికారాలు అప్పగించింది. పోలీసు స్టేషన్ హోదా కూడా కల్పించింది. కేసు దర్యాప్తు వివరాలు, ఇతరత్రా వెలికి తీసిన అంశాలను సీఐడీ డీజీతోపాటు డీజీపీకి 15 రోజులకు ఒకసారి నివేదిక ఇవ్వాలని ఉత్తర్వులో పేర్కొంది.

**డిస్టిలరీలు కబ్జా..** అధికారంలోకొచ్చిన వెంటనే మద్యం దోపిడీపై ద ృష్టి సారించిన జగన్ అండ్ కో.. మొదట మద్యం డిస్టిలరీస్‌ను బలవంతంగా లాక్కుంది. ఏపీలోనే పెద్దదైన నంద్యాల ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీసతోపాటు దాదాపు అన్నింటినీ గుప్పిట్లోకి తెచ్చుకుంది. నాణ్యమైన పాపులర్ బ్రాండ్లను తరిమేసి.. ఆయా డిస్టిలరీల్లో నాసిరకమైన 'జే' బ్రాండ్లు ఉత్పత్తి చేయించింది. కమీషన్లు ఇచ్చిన వారికి మాత్రమే రూ.వేల కోట్ల మద్యం ఆర్డర్లు ఇప్పించింది. రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ వద్ద 235 కంపెనీలు మద్యం సరఫరాకు నమోదై ఉండగా.. వాటిలో ఏడింటికి మాత్రమే రూ.9,221 కోట్ల ఆర్డర్లు ఇప్పించారు. ఎస్ఎసజే షుగర్స్ అండ్ ప్రొడక్ట్స్‌కు రూ.2,876 కోట్లు.. ఎస్పీవై ఆగ్రోస్ ఇండస్ట్రీస్-1,569 కోట్లు.. తిలక్‌నగర్ ఇండస్ట్రీస్-1,472 కోట్లు.. సెంటినీ బయో ప్రొడక్ట్స్-1,132 కోట్లు.. ఎలైడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలరీస్-983 కోట్లు.. ఆదాన్ డిస్టిలరీస్-739 కోట్లు.. లీలా డిస్టిలరీసకు రూ.450 కోట్ల మేర ఇచ్చిన ఆర్డర్ల వెనుక భారీగా అవినీతిని గుర్తించింది.

**అడ్డగోలు వసూళ్లు 3,113 కోట్లు**

వ్యవస్థీక ృత మాఫియాగా ఏర్పడిన జే గ్యాంగ్ సభ్యులు మద్యం కుంభకోణంలో రూ.3,113 కోట్లు వసూలు చేసినట్లు ఇప్పటికే తేలింది. ఇంత పెద్ద మొత్తాన్ని ఎవరో వచ్చి కోడ్ చెప్పి మాఫియా తరహాలో తీసుకెళ్లిన వైనం నుంచి హవాలా వరకూ ఎవరి పాత్ర ఎంత అనేదానిని ఇక సిట్ తేల్చనుంది. తెరవెనుక సూత్రధారి రాజ్ కసిరెడ్డి నుంచి నేరు గా ప్రమేయమున్న మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి వరకూ అందరికీ శ్రీముఖాలు పంపే అవకాశాలున్నాయి. విదేశీ సిమ్‌లు వాడి ప్రకాశ్ కాలింగ్ పేరుతో వసూలు చేసిన వ్యక్తుల నుంచి నగదు తీసుకెళ్లిన వ్యక్తుల గుట్టు రట్టు చేయబోతోందని పోలీసు వర్గాలు తెలిపాయి. కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి సొంత బ్రాండ్లతోపాటు ఇచ్చిన భారీ ఆర్డర్ల వెనకున్న రహస్యాన్ని సిట్ ఛేదిస్తుందని పేర్కొన్నాయి

## కమీషన్లు ఇస్తేనే మద్యం ఆర్డర్లు..

ప్రజలను మద్యానికి దూరం చేస్తున్నామంటూ.. భారీగా లిక్కర్ ధరలు పెంచేసి.. కమీషన్లు ఇచ్చిన వారికే ఆర్డర్లు ఇచ్చిన వైసీపీ పెద్దల బాగోతాన్ని.. కూటమి ప్రభుత్వం వెలుగులోకి తెచ్చింది. ఎక్సైజ్ కమిషనర్ ఎంకే మీనా ఇచ్చిన ప్రాథమిక నివేదిక ఆధారంగా గత సెప్టెంబరు చివరి వారంలో కేసు నమోదు చేసిన సీఐడీ మరింత సమాచారం సేకరించింది. పాపులర్ మద్యం బ్రాండ్లను తరిమేసి.. నాసిరకం జే బ్రాండ్లు తెచ్చి షాపులకు సరఫరా చేసినట్లు గుర్తించింది. అందుకు ప్రతిఫలంగా ప్రతి బాక్స్‌పై కనీసం రూ.150 నుంచి గరిష‘ంగా రూ.450 వరకూ నాటి ప్రభుత్వ పెద్దలు వసూలు చేసినట్లు ఆ?ధారాలు సేకరించింది. వైసీపీ ఎంపీలు మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి (ఈయన ఇటీవల వైసీపీకి, రాజ్యసభకు రాజీనామా చేశారు) ఇందులో కీలక పాత్ర పోషించినట్లు తేల్చింది. ప్రతి నెలా రూ.60 కోట్లకు తగ్గకుండా ప్రతి వారం ఒక వాహనంలో కమీషన్ డబ్బులు తీసుకొచ్చి ప్యాలెస్ పెద్దలు చెప్పిన చోటకు చేర్చినట్లు గుర్తించింది. జగన్ పాలనలో ఐటీ సలహాదారుగా వ్యవహరించిన కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అలియాస్ రాజ్ ఆ భారీ నల్లధనాన్ని హవాలా రూపంలో ముఖ్య నేతకు చేర్చిన వైనాన్ని కనిపెట్టింది.

# మేడారంలో ఘనంగాగుడి మెలిగే పండుగ

## మినీ జాతర పూజా కార్యక్రమాలు ప్రారంభం

## మేడారంలో సమ్మక్క, కన్నెపెల్లిలో సారలమ్మ ఆలయాలు శుద్ధి

## ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజారులు



ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 5 పల్లె వెలుగు తాడ్వాయి మండలం

మేడారం, కన్నెపల్లి గ్రామాలలో పూజారులు బుధవారం గుడి మెలిగే పండుగ ఘనంగా నిర్వహించారు. మినీ జాతరకు వారం ముందు, ఈ గుడి మెలిగే పండుగ ను చేస్తారు. పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు మేడారంలో, కన్నెపల్లిలో సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య ఆధ్వర్యంలో పూజారులు అత్యంత నియమ నిష‘లతో వారి ఇండ్లను, దేవాలయాలను(గుడి లను) శుద్ధి చేసుకుని, అటవీ ప్రాంతానికి వెళ్లి గుట్ట గడ్డిని సేకరించి గుడిపై కప్పారు. అనంతరం గుళ్ళల్లో మహిళలు రంగురంగుల ముగ్గులను వేసి అలంకరించారు. గుడి ప్రాంగణం మొత్తం రంగురంగుల ముగ్గులతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. గుడి మెలిగే పండగతో వనదేవతల మినీ జాతర ప్రారంభమైనట్లు పూజారులు భావిస్తారు. ఇప్పటినుంచి పూజారులు అత్యంత నియమనిష్టలు పాటిస్తారు. మల్లి వచ్చే 12 తారీకు బుధవారం రోజున మినీ జాతర (మండే మెలిగే పండుగను) నిర్వహిస్తారు. మేడారం మినీ జాతర ఉత్సవాలు ఊపందుకున్నాయి. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన మునేందర్, కొక్కెర క ృష?య్య, మల్లెల ముత్తయ్య, బొక్కెన్న, మహేష్, సిద్ధబోయిన అరుణ్, సిద్దబోయిన పాపారావు, సిద్ధబోయిన నితిన్, అభ్యుదయ సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన బోజారావు, రానా రమేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్లాస్ టీచర్ సంతోష్ మరియు ప్రిన్సిపాల్ పైన శాఖ పరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేయాలి

## పి డి ఎస్ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్





కరీంనగర్ జిల్లా పల్లె వెలుగు ఫిబ్రవరి 05: హుస్నాబాద్ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న 9 మంది విద్యార్థుల పైన విచక్షణ రహితంగా తీవ్రంగా సెకండ్ ఇయర్ విద్యార్థులు రామ్ చరణ్ అఖిల్ కొట్టడం జరిగింది. క్లాస్ టీచర్ సంతోష్ సార్ క్లాస్ చెప్పుండగా ఇంటర్ సెకండియర్ విద్యార్థులు రామ్ చరణ్ అఖిల్ ఒకసారి మీరు బయటికి వెళ్ళండి. అని చెప్పడంతో ఆ యొక్క టీచర్ బయటికి వెళ్లిపోవడం జరిగింది. విద్యార్థులను కాపాడాల్సిన టీచర్ సెకండియర్ విద్యార్థులకు సహకరించడం జరిగింది. హుస్నాబాద్ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తల్లిదండ్రులు ఎందుకు కొట్టారు అని చెప్పి అడగగా సమన్వయం పాటించకుండా మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి మీ పిల్లలని ఇక్కడ చదవకుండా చూస్తాము తల్లిదండ్రులను బెదిరిస్తున్న ప్రిన్సిపాల్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు బాధ్యతగా ఉండాల్సినటువంటి విధుల పట్ల బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్ క్లాస్ టీచర్ పైన శాఖపరమైన చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించాలని పిడిఎస్యు ప్రతి జిల్లా ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము.

# విజయ విగ్నేశ్వర ఆలయంలో రోజారమణి ఆధ్వర్యంలో అన్నదానం

## పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగాసీతారాములు



కొత్తగూడెం ( పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 5:-) సమంత కుంబ్ 2025 శుభ సందర్భముగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి వస్తున్న శుభ సందర్భంలో జీయర్ భక్తురాలు రోజా రమణి కొత్తగూడెంలోని విజయ విగ్నేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి శంకర్ బాబు, కోనేరు చిన్ని, కొదుమూరి శ్రీనివాస్ రావు, అయితా ప్రకాష్, పల్లపోతు వాసు, అనూప్ ఖండేల్ వాల్, సంక శ్రీనివాస్, గునపాటి ఆనంద్, జీవీ, నగేష్, మరియు విజయ విగ్నేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


# మేడారంలో ఘనంగాగుడి మెలిగే పండుగ

## మినీ జాతర పూజా కార్యక్రమాలు ప్రారంభం

## మేడారంలో సమ్మక్క, కన్నెపెల్లిలో సారలమ్మ ఆలయాలు శుద్ధి

## ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజారులు




ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 5 పల్లె వెలుగు తాడ్వాయి మండలం

మేడారం, కన్నెపల్లి గ్రామాలలో పూజారులు బుధవారం గుడి మెలిగే పండుగ ఘనంగా నిర్వహించారు. మినీ జాతరకు వారం ముందు, ఈ గుడి మెలిగే పండుగ ను చేస్తారు. పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు మేడారంలో, కన్నెపల్లిలో సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య ఆధ్వర్యంలో పూజారులు అత్యంత నియమ నిష‘లతో వారి ఇండ్లను, దేవాలయాలను(గుడి లను) శుద్ధి చేసుకుని, అటవీ ప్రాంతానికి వెళ్లి గుట్ట గడ్డిని సేకరించి గుడిపై కప్పారు. అనంతరం గుళ్ళల్లో మహిళలు రంగురంగుల ముగ్గులను వేసి అలంకరించారు. గుడి ప్రాంగణం మొత్తం రంగురంగుల ముగ్గులతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. గుడి మెలిగే పండగతో వనదేవతల మినీ జాతర ప్రారంభమైనట్లు పూజారులు భావిస్తారు. ఇప్పటినుంచి పూజారులు అత్యంత నియమనిష్టలు పాటిస్తారు. మల్లి వచ్చే 12 తారీకు బుధవారం రోజున మినీ జాతర (మండే మెలిగే పండుగను) నిర్వహిస్తారు. మేడారం మినీ జాతర ఉత్సవాలు ఊపందుకున్నాయి. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన మునేందర్, కొక్కెర క ృష?య్య, మల్లెల ముత్తయ్య, బొక్కెన్న, మహేష్, సిద్ధబోయిన అరుణ్, సిద్దబోయిన పాపారావు, సిద్ధబోయిన నితిన్, అభ్యుదయ సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన బోజారావు, రానా రమేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ దత్తత, కొండపర్తి గ్రామ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

## ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

## కొండపర్తి గ్రామాన్ని సందర్శించి, పరిశీలించిన కలెక్టర్

ములుగు బ్యూరో: పల్లె వెలుగు గవర్నర్ దత్తత తీసుకున్న గిరిజన గ్రామమైన "కొండపర్తి" అభివ ృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గవర్నర్ విషు? దేవ్, జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్, ప్రైవేట్ సెక్రటరీ పవన్ సింగ్ లతో కలిసి రాష్ట్ర గవర్నర్ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలంలోని కొండపర్తి గ్రామంను సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, సోలార్ ఆర్గనైజింగ్ సిస్టం, మసాలా మేకింగ్, టైలరింగ్ సెంటర్, స్కూల్, అంగన్వాడి భవనాల కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ , వాటర్ సప్లై తదితర అభివ ృద్ధి పనులను పరిశిలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామములో 79 బిపిఎల్ గ ృహాలు ఉన్నాయని, 370 మంది జనాభా జీవనోపాధి మెరుగుపర్చుటకు వ్యయసాయం చేసుకొనుటకు 10 ఎకరాల వ్యవసాయ భూమిలో ఒక బోర్ వేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, మండల ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, తహసిల్దార్, ఎంపీడీవో సుమన వాణి, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు





# కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. సీఐటీయు







**బేతంచెర్ల ఫిబ్రవరి 5 పల్లె వెలుగు** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని ,కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శివై బి. వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిఐటియు ఆధ్వర్యంలో దేశ వ్యాపిత నిరసన కార్యక్రమంలో భాగంగా, బేతంచెర్ల లోగల సిఐటియు కార్యాలయం దగ్గర నుండి, పాత బస్టాండ్ కొత్త బస్టాండ్ మీదుగా బేతంచెర్ల మండల తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం తహసీల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా చేయడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమం సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఎన్ వెంకటరమణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వై.ఎల్లయ్య వైబి.వెంకటేశ్వర్లు,జి.సేబారాణి మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకులంగా మార్చే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.బ్రిటిష్ కాలంలోనే, ఆనాడు చట్టాలు లేని కాలంలోనే, కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడి, ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, ఆనాడే ఆ ప్రభుత్వాలు,చట్టాలను అమలు చేశాయన్నారు.ఈ మధ్యకాలంలో కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత,ఆ ప్రభుత్వానికి అనుకూలంగా మార్చడానికి, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉండే విధంగా, 44 కార్మిక చట్టాలను కేవలం 4 లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులను రోడ్డుపాల చేయుటకు పూనుకున్నదన్నారు. దేశంలోనే అత్యున్నతమైన ప్రధాన రంగం ట్రాన్స్పోర్ట్ రంగం అని అన్నారు.ఆ రంగాన్ని ప్రైవేటు శక్తులకు అప్పగించాలని, ఆ రంగంలోపనిచేసేడ్రైవర్లకు,ఉరితాడులాంటి, జీవో నెంబర్ 21ని,మరియు హిట్ అండ్ రన్ 106 (1)(2) సెక్షన్ చట్టాన్ని అమలు చేయడం జరిగింది. ఈ చట్టం వలన వాహన డ్రైవరు ఎక్కువ కాలము జైల్లో ఉండడం తప్ప మరొకటి కాదని అన్నారు. కనుక ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు ఇటువంటి దుర్మార్గమైన ఆలోచనలు మానుకొని నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని అన్నారు కార్మికుల డిమాండ్ల నన్నింటిని సాధించుకునేంతవరకు పోరాడుతామని వారు ప్రభుత్వాలను హెచ్చరించారు అనంతరం కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రంను బేతంచెర్ల మండల తహసీల్దార్ ప్రకాష్ బాబుకుఅందజేశారు.కార్యక్రమంలోఎస్. ఖాజాబాషా,నారాయణరెడ్డి,జె.శ్రీనివాసులు, స్వామి నాయుడు, యు. హరిప్రసాద్,హుస్సేన్, లక్ష్మన్న, జి.సేబారాణి, గుల్జార్ బి, నాగలక్ష్మి, రామలక్ష్మి,సుజాత, లక్ష్మీదేవి, రంగడు,గణ మద్దిలేటి, పద్మావతి,తిమ్మయ్య, సాలయ్య, టింగు,రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శం.

**– ఇదో చారిత్రాత్మక ఘట్టం. ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచి.**

**– దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ దూరదృష్టికి ఇదొక నిదర్శనం**



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 05 . పల్లె వెలుగు** ):ఆంధ్రప్రదేశ్లో కూడా కూటమి ప్రభుత్వం కుల గణన చేపట్టాలి జనాభా దామాషా ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను పెంచాలి జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ నిధులు కేటాయించి నిరుద్యోగ యువతను ఆదుకోవాలని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డీసీసీ అధ్యక్షులు జై లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు.బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినందుకు ఎవరు జనాభా ఎంత ఉందో తేటతెల్లమైపోయిందని.ఈ దేశానికే ఒక ఆదర్శంగా మనం భావించాలని దేశంలో కూడా ప్రధాన నరేంద్ర మోడీ గారు కుల గణన చేపట్టాలని ఈ దేశంలో చెట్లకు జంతువులకు పశువులకు లెక్కలు ఉన్నాయి గాని దేశంలో సగానికి పైగా ఉన్నటువంటి బీసీల లెక్కలు లేకపోవడంతో అన్ని రంగాల్లో విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీలు తీవ్రంగా వెనకబడ్డారని ఆంధ్రప్రదేశ్ లో కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవ తీసుకొని ఆంధ్రప్రదేశ్లో కూడా చేపట్టాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు, 17 శాతం ఎస్సీలు, 10 శాతం ఎస్టీలు అంటే దాదాపు 90 శాతం వెనుకబడిన, బలహీన వర్గాల ప్రజలే ఉండటం విస్మయ పరిచిన అంశం.కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. – ఏపీలో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని నమ్ముతున్నాం. – ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య తేల్చాలి. – కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంత మంది ఉన్నారో లెక్కలు తీయాలి.మనమెంతో మనకంతా అన్నట్లుగా.. రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో వారి వాటా వారికి దక్కాలి. – జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాలి.– గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా.. – బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ గారు ఆ సర్వే వివరాలు తొక్కిపెట్టారు. – బయటకు రాకుండా జాగ్రత్తపడ్డారు. బీజేపీ డైరెక్షన్ లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారు. – ఇక దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ గారు డిమాండ్ చేస్తుంటే.. – రిజర్వేషన్లు రద్దుకు కుట్ర అని బీజేపీ తప్పు దారి పట్టిస్తోంది.– బీజేపీ ఉచ్చులో మీరు పడవద్దని.. వెంటనే ఏపీలో కూడా కులగణన చేపట్టాలని..– ముఖ్యమంత్రి చంద్రబాబు ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ల్గొన్నారు పఠాన్ అబూ ఖాన్ నంద్యాల పార్లమెంట్ డిసిసి ఉపాధ్యక్షులు బాలస్వామి పాల్గొన్నారు.

# బండిఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ






**–జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల క్రైమ్. ఫిబ్రవరి 05 .పల్లె వెలుగు** ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని బండిఆత్మకూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాల వివరాలు అడిగి తెలుసుకుని చట్ట పరిధిలో డిస్పోజల్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా విచారించి పరిష్కరించాలని, స్టేషన్ రికార్డులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు.బండిఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో సిసి కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను తెలియచేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని, వీలైనంత తక్కువ సమయంలో ఎక్కువ సి.సి కెమెరాలను అమర్చుకునేలా చర్యలు తీసుకోవాలని ఎస్సై జగన్మోహన్ కి తెలియజేశారు.ప్రజలు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఎక్కువగా అవగాహన కల్పించాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజల తో మాట్లాడి సమస్యలు తెలుసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి, క్షుణ?ంగా విచారించి నిర్దిష్ట సమయంలో చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు.పాత నేరస్థులు, నేర చరిత్రగల వారు, అనుమానితులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి.రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.సిబ్బందితో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి విధులు అడిగి తెలుసుకుని వ ృత్తి నైపుణ్యం పెంపొందించుకునేందుకు, మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. వ ృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన ద ృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.






# నవజీవన్ చెవిటి విద్యార్థులకు స్కూల్ కిట్లను పంపిణి

**-ఎన్ఎండి ఫిరోజ్**



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 05 . పల్లె వెలుగు** నంద్యాల నియోజకవర్గంలోని అయ్యాలూరు మెట్ట వద్ద గల నవజీవన్ చెవిటి మూగ పిల్లల పాఠశాల విద్యార్థుల సహాయర్థం స్కూల్ కిట్లను తన చేతులా మీదుగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పంపిణి చేశారు.ఈ సందఠరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు ఇచ్చిన పిలుపు మేరకు నంద్యాల ప్రజలు పూల దండాలు, బాణాసంచా కాకుండా పేద పిల్లలకు అవసరమయ్యే పుస్తకాలు, పలకలు, స్కూల్ సామాగ్రి ఇవ్వగలరని తెలియజేస్తే ప్రజలు స్వచ్ఛందంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి అందజేశారు.. ప్రజలు స్వచ్ఛందంగా అందజేసిన స్కూల్ సామాగ్రిని నవజీవన్ పిల్లలకు అందజేయడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఈ మూగ మరియు చెవిటి పిల్లల పాఠశాలకు సంపూర?మైన సహాయ సహకారాలు అందజేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.నవజీవన పాఠశాల సిబ్బంది మహబూబ్ భాష మాట్లాడుతూ పేద మూగ చెవిటి పిల్లల చదువు కోసం సహాయార్థంగా ఈరోజు ఎన్ఎండి ఫిరోజ్ చేతుల మీదుగా స్కూల్ సామాగ్రిని అందుకోవడం జరిగిందన్నారు అందుకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి , తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కి హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలియజేస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో నవజీవన్ చెవిటి మరియు మూగ పాఠశాల సిబ్బంది మహబూబ్ బాషా , వినయ్ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు లేబర్ కోడ్లు రద్దు చెయ్యాలి

**-భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ**




**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 05 . పల్లె వెలుగు** :నంద్యాల పట్టణంలో హరిజనవాడ లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించినారు ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కమిటి సభ్యులు అబ్దుల్ ఆలాం హాజరైనారు అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, లేబర్ కోడ్లు రద్దు చేయాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం 13 నెలలు పాటు సాగిన రైతు ఉద్యమం సందఠరేగా రాతపూర్వకంగా ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలివేయడం దుర్మార్గమని దుయ్యబట్టారు. రైతు ఉద్యమానికి తలవంచి రద్దు చేసిన చట్టాలలోని విధానాలతోనే తిరిగి కొత్త చట్టాలుగా తీసుకువస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన సహకార చట్టం, వ్యవసాయ సాంకేతిక చట్టం రైతాంగాన్ని కార్పొరేట్ కంపెనీల పెత్తనం క్రిందకు తెచ్చేందుకు చేసినవే అని దుయ్యబట్టారు. సహకార చట్టంలో చేసిన మార్పుల వల్ల సహకార పరపతి సంఘాలు, పాడి సహకార సంఘాలు, మత్స్య సహకార సంఘాలను కార్పొరేట్ కంపెనీల గొడుగు క్రిందకు చేర్చడమే లక్ష్యంగా ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా జారీచేసిన వ్యవసాయ మార్కెట్ల జాతీయ విధానం చట్టం ప్రకారం మొత్తం విధానాలను వ్యవసాయాధారిత పరిశ్రమాధిపతులు, ఎగుమతి, దిగుమతి దారులు, విదేశీ వ్యాపారులు రైతుల పంటలను స్వేఛగా కొనుగోలు చేయడం, నిల్వ చేసుకోవడం, ఎగుమతి చేసుకోవడానికి అనుకూలంగా ఉన్నాయని అన్నారు. ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తుందని, విద్యుత్ సవరణ చట్టాన్ని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు పూనుకుంటోందని విమర్శించారు. రైతులు కోరుతున్న సి2౦50 ప్రకారం మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం, రైతులు, వ్యవసాయ కార్మికుల రుణ విముక్తి చట్టం, ఆహార భద్రత చట్టం కొనసాగింపు, ఉపాధి హామీ పథకం విస్తరణ, కౌలు రైతులకు రక్షణ కల్పించడంతో పాటు, కార్మికులకు నష్టకరమైన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయించడం కోసం మరింత తీవ్రంగా పోరాడవలసి ఉన్నదని అన్నారు. అనంతరం కర్నూల్ %ఒ%నంద్యాల ఉమ్మడి జిల్లాల కార్యదర్శి గా గాలి రవిరాజ్ ను ఎన్నుకున్నారనీ తెలిపారు.

# ఎస్పీని కలిసిన నగరపాలక కమిషనర్

**కర్నూలు పల్లె వెలుగు....** జిల్లా నూతన ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీకి కమిషనర్ పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు.



# అంగరంగ వైభవంగా సాగిన శ్రీ శ్రీ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి రథయాత్ర







## రథయాత్రలో పాల్గొన్న మంత్రి పార్థసారథి ఆగిరపల్లి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయాన్ని రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన దేవాలయాల్లో ఒకటిగా తీర్చిదిద్దుతా మంత్రి కొలుసు పార్థసారథి

**ఏలూరు (ఆగిరపల్లి): చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 5 పల్లె వెలుగు** ఆగిరపల్లి శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మి నరసింహ స్వామి వారి రథ యాత్ర బుధవారం అంగరంగ వైభవంగా సాగింది. మొదటిగా ఆగిరపల్లి పెద్దకటాయం సెంటర్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన తదనంతరం రథ యాత్రను రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి ప్రారంభించారు. ఈ యాత్ర పెద కటాయం సెంటర్ నుండి స్టేటుబ్యాంక్ వీధి చిన్న కటాయం మీదగా 4 మాడ వీధుల్లో గ్రామ పురవీధుల్లో సాగిన యాత్రకు పెద్ద ఎత్తున భక్తుల మొక్కులు తీర్చుకొంటూ స్వామికి పూజలు చేస్తూ, టెంకాయలు సమర్పిస్తూ భక్తులు తమ భక్తిని చాటారు. గ్రామ ప్రముఖ వీధులగుండా సాగిన రథయాత్ర చివరిగా బస్ స్టాండ్ సెంటర్లో గల రథశాలకు చేరుకుంది. ఉదయం 8 గంటలనుండి చివరి వరకు నిర్విరామముగా రథాన్ని లాగి భక్తులలో మంత్రి పార్థసారథి ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలన్నారు. శ్రీ శ్రీ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో రథ సప్తమి వేడుకలు రంగ రంగ వైభవంగా అందరి సహకారంతో జరిగాయన్నారు, మొదటిగా మంత్రి కొలుసు పార్థసారథికి గ్రామ ప్రజలు నాయకులు పెద్దలు మహిళలు చిన్నారులు కోలాట భజనలతో భాజా భజంత్రీలతో మేళతాళాలతో, బాణాసంచాలతో వెలుగులతో పూల వర్షంతో గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదనంతరం మంత్రి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని స్వామి వారికి ప్రార్థించానన్నారు,ఆగిరపల్లి గ్రామాన్ని స్మార్ట్ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. ,వచ్చే నాటికి దేవాలయాన్ని మరింత అభివ ృద్ధి చేస్తామన్నారు, త్వరలో రూ,2 కోట్ల తో నిర్మించే ఘాట్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రారంభిస్తామన్నారు, స్వామి వారి సన్నిధిని సకల సదుపాయాలు, సౌకర్యాలతో అభివ ృద్ధి చేస్తామన్నారు, గ్రామంలో కల్వర్టు త్వరలో నిర్మిస్తానని,ప్రత్యేక నిధులతో సి, సి, రోడ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి అన్నారు, గతంలో 2014– 2019 ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లకు కూడా బిల్లులు చెల్లిస్తామన్నారు. , గ్రామంలో ఒక్క పూరిల్లు లేకుండా వచ్చే మార్చి నుండి ఒకొక్కయింటికి రూ,3.50 లక్షల మంజూరు చేసి పక్కా ఇళ్లు కట్టిస్తానని మంత్రి తెలిపారు అర్హులైన అందరికీ పక్కా ఇళ్లు అర్హులైన అందరికీ పెన్షన్లు, అర్హులైన వికలాంగులందరికి పెన్షన్లు ఇప్పించే బాధ్యత నాది అని అన్నారు ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ,రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతీ కుటుంబం సుఖ సంతోషాలతో అభివ ృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివ ృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజలు సహకరించాలన్నారు.కోరిన కోరికలు తీర్చే స్వామి శోభనాచల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులతో ప్రక ృతి వైపరీత్యాలు తొలగి ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలన్నారు. స్వామి వారి ఆశీస్సులతో పాడి పంటలు విరివిగా పండి రాష్ట్ర ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు, చిన్నారులు, అధికారులు, తహశీల్దార్, దేవాలయ కార్యదర్శి, నాయకులు ,తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు, గ్రామ పెద్దలు భక్తులు, స్వామి వారి ఆశీస్సులు పొందారు.

# కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**ఢిల్లీ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 5 పల్లె వెలుగు** కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తో పాటు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సహచర ఎంపీలతో కలిసి బుధవారం డిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ ను మంత్రి నారా లోకేష్ శాలువాతో సత్కరించటంతో పాటు శ్రీ వెంకటేశ్వరస్వామి విగ్రహా ప్రతిమను బహుకరించారు.

అనంతరం కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ మంత్రి నారా లోకేష్, ఎంపిలతో రాష్ట్ర ప్రగతిని వేగవంతం చేయడానికి సంబంధించిన అనేక విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) గత పాలకుల అనాలోచిత విధానాలతో లక్షల కోట్ల అప్పుల్లో మునిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం అండగా ఉంటూ రాష్ట్రాభివ ృద్ధికి సహకరిస్తున్నందుకు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీక ృష? దేవరాయులు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర భారీ పరిశ్రమ, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎంపి గంటి హరీష్ మాధుర్, ఎంపి బస్తిపాటి నాగరాజు, బిజెపి ఎంపి సీఎం రమేష్, రాజ్యసభ ఎంపి సానా సతీష్ పాల్గొన్నారు.

# ఘనంగా శనగ – 776 " పంట క్షేత్ర దినోత్సవం



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 05 . పల్లె వెలుగు** :ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం చెందిన ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నంద్యాల 'ప్రిన్సిపల్ సైంటిస్ట్ 'డా. ఎ. రామక ృషా? రావ్, డా. ఎస్. నీలిమ, డా. శివరామక ృష? సంయుక్తంగా కలిసి నంద్యాల మండలంలో "పులిమద్ది" గ్రామంలో నంద్యాల సెనగ 776' (ఎన్ . బి.ఇ.జి.776) 'క్షేత్ర దినోత్సవ%శీ%' నిర్వహించడం జరిగినది.అఖిలభారత సమన్వయ పరిశోధన సంస్థ" ప్రణాళిక' లో భాగంగా శనగ పంట "ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలను" 15 మంది రైతులకు 15 ఎకరాలలో 'నంద్యాల సెనగ 776' (ఎన్ . బి.ఇ.జి.776) రకాన్ని రబీ 2024–25 పంట కాలంలో శనగ పంట "ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలను"సాగు చేయించడం జరిగినది. ప్రస్తుతం శనగ పంట పంటకోత దశలో ఉన్నట్లు గమనించడం జరిగినది.ఈ క్షేత్ర త్ర దినోత్సవం లో శాస్త్రవేత్తలు రైతులకు నంద్యాల సెనగ 776' (ఎన్ . బి.ఇ.జి.776) రకంలో మొక్కకు సుమారుగా 80 నుంచి 90 కాయలు వచ్చినట్లు, రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నటువంటి శనగరకం లో జె . జి. 11 రకం లో కేవలం 30 నుంచి 40 కాయలు మాత్రమే ఉన్నట్లు రైతులకు చూపించడం జరిగినది.నంద్యాల సెనగ 776' (ఎన్ . బి.ఇ.జి.776) రకం 'ఎండు తెగులు' ను సమర్థవంతంగా తట్టుకొని ఎకరానికి సుమారుగా 7 – 8 క్వింటాళ్లు (వర్షాధారం), 10 – 12 క్వింటాళ్లు (ఒకటి లేదా రెండు తడులు) దిగుబడి వస్తుందని అంతేకాకుండా పంటను "మిషన్ కోత" కు అనుకూలంగా ఉంటుందని రైతులకు తెలియజేశారు.కావున రైతులు శనగ పంట లో జె.జి.– 11 రకానికి ప్రత్యామ్నాయంగా 'నంద్యాల సెనగ రకాలను' సాగు చేసుకోవాలని రైతులకు సూచించడం జరిగింది.నంద్యాల శనగ రకాల" గురించి"రైతు సేవ కేంద్రాల" ద్వార తెలియ చేయాలని డాక్టర్ ఏ రామక ృషా?రావు, ప్రిన్సిపల్ సైంటిస్ట్, మండల వ్యవసాయ అధికారిని మరియు ఏ.డీ.ఏ. ని కోరారు.ఈ కార్యక్రమంలో పులిమద్ది 'రైతు సేవా కేంద్ర%శీ%' వి.ఎ.ఎ సురేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల దినోత్సవం పై అవగాహన కార్యక్రమం పాల్గొన్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాజు



**భీమవరం చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 5,పల్లె వెలుగు** 19 ఏళ్ల లోపు పిల్లలు అందరకి నులిపురుగుల నివారణ మాత్రలను తప్పక ఇప్పించేలా సంబంధిత శాఖలు సమన్వయంతో క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి "ఫిబ్రవరి 10న నిర్వహించే జాతీయ నులిపురుగుల దినోత్సవంపై" వివిధ శాఖల అధికారులతో కన్వర్జెన్సీ సమావేశాన్ని నిర్వహించి తగు ఆదేశాలను జారీచేశారు. జిల్లాలోని ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు వయసు కలిగిన పిల్లలలో నులిపురుగుల నివారణకు ఫిబ్రవరి 10న ఆల్బెండజోల్ మాత్రలను అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడి, కళాశాలల విద్యార్థులకు, బడి బయట ఉన్న పిల్లలకు కూడా ఇప్పించేందుకు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. బాలబాలికలలో రక్తహీనతకు ప్రధానంగా జీర?వ్యవస్థ లో చేరిన నులి పురుగులు కారణమౌతున్నాయని, వీటిని అరికట్టేందుకు ఏటా జాతీయ నులిపురుగుల నివారణ దినాన్ని ఉద్యమ స్థాయిలో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని ఈ నెల 10న జిల్లా వ్యాప్తంగా విస్త ృత స్థాయిలో నిర్వహించేందుకు వివిధ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగింది అన్నారు. జిల్లాలో 1 నుండి 19 వయస్సు కలిగిన పిల్లలు అంగన్వాడి సెంటర్లు 1,617, అన్ని యాజమాన్యాల క్రింద నడపబడుచున్న పాఠశాలలు 1,894, సాంకేతిక విద్యాసంస్థలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు 165, అంగన్వాడిలో చేరని, బడి బయట బాలలు 1,309 మొత్తం సుమారు 3,61, 272 మంది బాలబాలికలందరికీ ఈ నెల 10న నిర్దేశిత మోతాదు ప్రకారం ఆల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా ఇప్పించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించడంతోపాటు, ప్రధానోపాధ్యాలు, ప్రిన్సిపాళ్లు, వార్డెన్లను ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. ఇందుకు అవసరమైన మాత్రల నిల్వలను మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓల ద్వారా తమ పరిధిలోని అంగన్ వాడీ కేంద్రాలు, విద్యా సంస్థలకు సరఫరా చేయాలని వైద్య ఆరోగ్య అధికారులను ఆదేశించారు. ఈ మాత్రలను రెండేళ్ల లోపు పిల్లలకు అర టాబ్లెట్, 2 నుండి 19 ఏళ్ల లోపు పిల్లలకు పూర్తి టాబ్లెట్ ను, ఏదేని ఆహారం స్వీకరించిన తర్వాత శుభ్రమైన త్రాగునీటితో వేసేలా ఉపాధ్యాయులు, ఆశావర్కరులు, ఎఎన్ఎంలు, పారామెడికల్ సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు. సురక్షితమైన ఈ మాత్రలు వేసినపుడు అరుదుగా ఎవరికైనా స్వల్ప అస్వస్థత అనిపిస్తే అవసరమైన చికిత్సను అన్ని పిహెచ్సిలలో అందుబాటులో ఉంచాలన్నారు. అల్ బెండజాల్ మాత్రల పంపిణీతో పాటు ఆహారం తీసుకునే ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుగుకోవడం, గోళ్లు కత్తిరించుకోవడం, చెప్పులు ధరించడం వంటి ఆరోగ్య అలవాట్ల గురించి పిల్లలందరికీ తప్పని సరిగా ప్రదర్శనా పూర్వకంగా వివరించాలన్నారు. ఫిబ్రవరి 10న ఏకారణం చేతైనా మాత్రలు వేసుకోని పిల్లలు మిగిలిపోతే అటువంటి వారందరికీ కూడా మాప్ అప్ కార్యక్రమాల ద్వారా ఫిబ్రవరి 17న పంపిణీ చేయాలని, ఏ ఒక్కరూ మాత్రలు మిస్ కాకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు ఈ నెల 10న తమ విద్యా సంస్థలో పిల్లలు ప్రతి ఒక్కరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశామనే ధ ృవీకరణను తమకు " సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్యవంతమైన భావి పౌరులను దేశానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఆరోగ్య సిబ్బంది సమిష్టిగా జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో రాష్ట్రీయ బాల సురక్ష కోఆర్డినేటర్ డాక్టర్ బి.భావన, డిసిహెచ్ఎస్ పి.సూర్యనారాయణ, డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.కీర్తి కిరణ్, నరసాపురం డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ స్వరూప్, డిఇఓ ఇ.నారాయణ, ఐ సి డి ఎస్ పిడి బి.సుజాత రాణి, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సూపరింటెండెంట్ ఏ.అనంతలక్ష్మి, పిహెచ్సిల వైద్యులు, వైద్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలకు సిద్ధం




**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 05 పల్లె వెలుగు** :ఇంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను సమగ్రంగా అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతులకు గతంలో మోడీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రైతుల పండించే అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఎరువుల ధరలు తగ్గించాలని, వ్యవసాయ కార్మికులకు ఉపాధి 200 రోజులు పని దినాలు కల్పించి 600 రూపాయలు రోజు కూలి ఇవ్వాలని, కౌలు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని, కౌలు రైతుల కోసం సమగ్ర చట్టం చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతూ 100 బైకులు కు పైగా బైక్ ర్యాలీ టేక్కే మార్కెట్ యార్డ్ నుండి శ్రీనివాస సెంటర్, గాంధీ చౌక్ సంజీవనగర్, మీదుగా మున్సిపల్ కార్యాలయం చేరుకుని అనంతరం ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని లేబర్ సీనియర్ అసిస్టెంట్ అధికారి బేగం గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి రమేష్ కుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ కార్యదర్శి కే మహమ్మద్ గౌస్, జిల్లా కార్యదర్శి వెన్న బాల వెంకట్, సిఐటియు నాయకులు పుల్లా నరసింహ, పి వెంకట లింగం తోపాటు సిఐటియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రధానమంత్రి చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా చేసింది వీటి వలన కార్మికులకు ఎలాంటి హక్కు లేకుండా నయా బానిసలుగా చేయాలని చూస్తుంది కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, వీటివలన కార్మికులు హక్కులను పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉంది ముఖ్యంగా యూనియన్ పెట్టుకోవాలంటే యాజమాన్ల అనుమతితో కండిషన్లతో పెట్టుకోవాల్సి ఉంటుంది యాజమానులు విచ్చేసి తీసుకోవాలి లేకుంటే అడిగే హక్కు లేదు సమ్మె చేసే హక్కు లేదు యాజమానులు కార్మికులను ఉద్యోగం నుంచి ఎప్పుడు తొలగిస్తే అప్పుడు ఏమాత్రం వర్షం చేసే హక్కు లేకుండా ఇంటికి వెళ్లాల్సిందే అనే రీతిలో ఉన్నాయని వెంటనే వీటిని రద్దు చేసుకోవాలని, బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించి సమర్థవంతంగా అమలు చేయాలని, అదేవిధంగా దేశవ్యాప్తంగా ఉన్న స్కీం వర్కర్స్ (అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, వివోఏ) లాంటి కార్మికుల కు కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, రాజకీయ, అధికారుల వేధింపులు ఆపాలని కోరుతున్నాము.

# తెలుగుదేశం పార్టీ లోకి చేరిన 11 వైసిపి కుటుంబాలు





## వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి సవిత

**అనంతపురం(గోరంట్ల) చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 5 పల్లె వెలుగు**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నియోజకవర్గంలో మంత్రి సవిత నాయకత్వంలో జరుగుతున్న అభివ ృద్ధిని చూసి ఆకర్షితులై వైసిపి పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం మేరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 11 వైసీపీ కుటుంబాలు సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో అభివ ృద్ధి శూన్యమని కూటమి ప్రభుత్వం వచ్చాక అభివ ృద్ధి పరుగులు పెడుతుందని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధిని చూసి ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నామని తెలియజేసిన నాయకులు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారందరికీ మంత్రి సవిత కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులకు నష్టాల ఘాటు



**ఆశలు తారుమారు దిగజారిన ధరలు క్వింటా**
**రూ. 12 వేలుకు పడిపోయినరేటు**
**గత ఎడాది రూ 21 వేలు పలికిన మైనం**
**ఆందోళనలో రైతన్నలు**
**తెగుళ్లతో తగ్గిన దిగుబడులు**
**దిక్కుతోచని రైతులు, పట్టించుకోని ప్రభుత్వం**

జూపాడుబంగ్లా ఫిబ్రవరి 5 పల్లె వెలుగు మండలంలోని పలు గ్రామాల్లో మిర్చి సాగు చేసిన రైతుల ఆశలు తారు మారయ్యాయి. ఈ ఏడాది మిర్చి సాగు చేసిన రైతులకు ఘాటు తగ్గింది. వరుస తెగుళ్ల కోలుకోక ముందే ధరలు ఒకసారిగా పతనమయ్యాయి. దీంతో మిర్చి సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. పెరిగిన పెట్టుబడులు ఒకవైపు, దిగుబడులు చూస్తే మరొకవైపు, మిర్చి రైతులను కన్నీరు పెట్టిస్తున్నాయి. బొబ్బెర, జెమిని, ఆకు ముడత,తెగుళ్ల సోకడంతో దిగుబడి కూడా అంతంత మాత్రంగానే ఉంది . ఎకరానికి 20 క్వింటాళు రావాల్సిన మిర్చి 8 క్వింటాళ్లకే పడిపోయాయి. దీంతో రైతులు పెట్టుబడి పోను కూలి కూత ఖర్చులకు సరిపోయే పరిస్థితి ఏర్పడింది. భాస్కరపురం గ్రామంలో ఖరీఫ్ రబీలో కలిపి60 ఎకరాలలో మిర్చి పంటను సాగు చేసిన దగ్గర నుంచి కాపు దశ వచ్చేవరకు రకరకాల తెగుళ్లతో ఫైర్ ఎదుగుదల లేక రైతులు అల్లాడిపోయారు. అనేక మందులు వాడిన దిగుబడి అంతంత మాత్రంగానే ఉంది. ప్రధానంగా సూపర్ టెన్ రకంగా ఎక్కువగా సాగు చేశారు. ఈ ఏడాది మిర్చి పూత దశలో ఉన్న సమయంలో వర్షాలు కురవడంతో పంటలకు తెగుళ్ల సోకి వచ్చిన పంట నైన అమ్ముకునీ పెట్టుబడులైన రాబట్టుకుందామనుకుంటే రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. దీంతో చేసిన అప్పును ఎలా తీర్చాలో అర్థం కాక విలవిలలాడుతున్నారు. గత 20 రోజుల నుంచి ముమ్మరంగా మిర్చి కోతలు కోసి కల్లాలో ఆర బెట్టారు. అమ్మకాలు కూడా చేస్తున్నారు. ఎకరానికి పెట్టుబడి మాత్రం లక్ష్యా నుంచి రూ ఒక్క లక్ష ఇరవై వేలు రూపాయలు ఎకరాకు ఖర్చు అవుతుంది. దీంతో దిగుబడి అంతంత మాత్రంగా ఉండటం కూలిలు కోత ఖర్చులు పెరిగిపోవడంతో మిర్చి సాగు రైతులు నష్టాల మూట గట్టువాల్సిన పరిస్థితి ఏర్పడింది. కౌలు రైతుల పరిస్థితి అయితే మరింత దయనీయంగా ఉంది. దళారులు రైతుల అవసరతను ఆసరాగా తీసుకొని తక్కువ ధరకే మిర్చి కొనుగోలు చేస్తున్నారు. ఇదే మంటే ఇతర దేశాలకు ఎగుమతి లేదని వంక చూపి రైతులను నిలువుగా మోసం చేస్తున్నారు. ఆరు కాలం పండించిన పంటను అమ్ముకునే సమయంలో గిట్టుబాటు ధర లేక తక్కువ ధరలకు విక్రయించి నష్టాల ఊబిలో కూరుకు పోతున్నారు. కొంతమంది రైతుల గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లి అమ్ముకుంటుండగా మరి కొంతమంది రైతులకు కలల్లోనే దళారులకు అమ్ముకుంటున్నారు.

### కోత కూలి కూడా వచ్చే పరిస్థితి లేదు....



ఈ ఏడాది నాలుగు ఎకరాలు మిర్చి పంట సాగు చేశాను. ఎకరాకు లక్ష రూపాయల చొప్పున నాలుగు లక్షల పెట్టుబడి పెట్టాను. తీరా దిగుబడి చూస్తే గుండెలు బాదుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. నల్ల తెగులు తామర బొబ్బెర తెగుళ్లతో దిగుబడి తగ్గిపోయింది. అనకొరగా వచ్చిన దిగుబడిని అమ్ముకోవడానికి మార్కెట్ కు వెళితే గిట్టుబాటు ధర లేక నష్టాలను చూడవలసి వస్తుంది. ప్రభుత్వమే మిర్చి రైతులను ఆదుకోవాలి.

### ఈ ఏడాది ఇబ్బందికర పరిస్తితి....



ఈ ఏడాది మిర్చి సాగు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. దిగుబడి పాతాళానికి పడిపోయింది. ఖర్చులు ఎక్కువయ్యాయి. ప్రస్తుతం మార్కెట్లో క్వింటా 10,000 మాత్రమే పలుకుతుంది. ఇలాగైతే పంటకు తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదు. పైసా కూడా మిగిలే పరిస్దితి కనిపించడం లేదు.

**జి రాముడు రైతు భాస్కరాపురం (గ్రామం)**

## యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను పొందాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, పల్లె వెలుగు ..యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను పొందాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సూచించారు.బుధవారం బి.తాండ్రపాడులో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ భవనాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు విద్యతో పాటు వివిధ అంశాల్లో నైపుణ్యాలు ఎంతో అవసరం అన్నారు.. పట్టణ ప్రాంతాల్లోని యువతీ, యువకులతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతీ, యువకులకు అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు....గ్రామీణ యువతలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి కెనరా బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా వివిధ అంశాల్లో నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు..చాలా మంచి సౌకర్యాలతో నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంస్థ నిర్వహిస్తున్న కోర్సుల్లో చేరి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉపాధి పొందాలని కలెక్టర్ సూచించారు .. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి, డిగ్రీ పూర్తిచేసిన 18-45సం.ల యువతీ, యువకులకు పలు కోర్సుల్లో శిక్షణ కార్యక్రమాలు నడుస్తున్నాయన్నారు..పురుషులకు టూ వీలర్ మోటారు సైకిల్ సర్వీసింగ్/రిపేరు, సెల్ ఫోన్ సర్వీసింగ్, ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీ ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ తదితర కోర్సుల్లో, మహిళలకు టైలరింగ్, డ్రెస్ డిజైనింగ్, బ్యూటీషియన్ తదితర కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు.. శిక్షణతో పాటు ఉచిత భోజన,వసతి సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు.. ఈ కోర్సుల్లో చేరి, ప్రస్తుతం ఉన్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఎప్పటికప్పుడు తమ పరిజ్ఞానాన్ని అప్డేట్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.. నైపుణ్యానికి తోడుగా ఆర్థికంగా చేయూత ఇవ్వడానికి డిఆర్డిఎ, మెప్మా, బ్యాంకింగ్ రంగాల్లో చాలా పథకాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకుని, యువత తమ జీవితాల్లో పురోభివృద్ధి సాధించి, తమ కుటుంబాలకు తోడుగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.. అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి మాట్లాడుతూ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా చాలా సంవత్సరాల నుండి యువతీ, యువకులకు నైపుణ్య పరంగా శిక్షణను ఇచ్చి, వారికి ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతోందని, ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు జనరల్ మేనేజర్ ఐ.పాండురంగ మితన్ తాయ మాట్లాడుతూ గ్రామీణ యువతీ, యువకుల్లో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడం కోసం ఈ శిక్షణ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 1982వ సంవత్సరం నుండి ఈ సంస్థ ద్వారా యువతీ, యువకులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతోందని, నూతనంగా నిర్మించిన ఈ భవనం ద్వారా మరిన్ని నైపుణ్య అభివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.అంతకుముందు భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు విద్యార్థినులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శిక్షణ సంస్థలోని వర్క్ షాప్స్, జెంట్స్ డార్మెటరీ, లేడీస్ డార్మెటరీ, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్స్ ను ప్రారంభించి, పరిశీలించారు . శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు యూనిఫామ్, సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుశాంత్ కుమార్, శిక్షణ సంస్థ డైరెక్టర్ పుష్ప కుమార్, ఎల్డిఎం రామచంద్ర రావు, డిఆర్డిఏ పిడి నాగశివలీల, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



# చట్టపరిధిలోబడి సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా రీసర్వే






**సిసిఎల్ఎ ఛీఫ్ కమీషనర్ జయలక్ష్మి**

గుంటూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 5 పల్లె వెలుగు విజయవంతగా రీసర్వే డిప్యూటీ తాహసీల్దార్ ల రాష్ట్ర స్థాయి శిక్షణ, సమీక్ష సదస్సు చట్టపరిధికి లోబడి సహజ న్యాయ సూత్రాలను అన్వయిస్తూ రీసర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సిసిఎల్ఎ ఛీఫ్ కమీషనర్ జి.జయలక్ష్మి స్పష్టం చేసారు. గతంలో జరిగిన తప్పిదాలను అధికమిస్తూ సజావుగా రీసర్వే వ్యవహారాలను పూర్తి చేయాలని సూచించారు. బుధవారం గుంటూరు నాగార్జునా విశ్వవిద్యాలయం ఆడిటోరి యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రీసర్వే డిప్యూటీ తాహసీల్దార్ శిక్షణ, సమీక్ష కార్యక్రమానికి సిసిఎల్ఎ ఛీఫ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా జయలక్ష్మి మాటాడుతూ రీసర్వే డిటిలకు విస్తృత అధికారాలు కల్పించటం జరిగిందని వాటిని సమస్యల పరిష్కారానికి వినియోగిం చాలన్నారు. కొందరు చేసిన తప్పిదాల వల్ల రెవిన్యూ రికార్డులలో నెలకొన్న లోపాలను అధికమించి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా స్పష్టమైన రికార్డుల రూపకల్పనకు మార్గం సుగమం చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు రీసర్వే ప్రాజెక్టు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పనులు పూర్తి చేసి హక్కు దారుల మన్ననలను పొందాలన్నారు. అధికారులు తమ పరిజా?నాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి వినియోగిం చాలని, తాము ఇచ్చే ఉత్తర్వులలో స్పష్టత ఉండాలని అదేశిం చారు. తప్పులు చేసే వారిని ఉపేక్షించబోమని, కఠిన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. సర్వే సెటిల్మెంట్, భూమి రికార్డుల సంచాలకులు డాక్టర్ ప్రభాకర్ రెడ్డి కీలకోపన్యాసం చేస్తూ రీసర్వే అధికారులు ప్రజలకు జవాబుదారిగా, రైతుల సంతృప్తే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. అందుబా టులో ఉన్న చట్టాలను అయా సమస్యల వారిగా అన్వయింప చేసుకుని న్యాయమైన ఉత్తర్వులు వెలువరిం చాలన్నారు. ప్రస్తుతం రీసర్వేకు తగిన సమయం ఇచ్చినందున ఎట్టి పరిస్థితులోనూ తప్పులకు అవకాశం ఉండకూడదన్నారు. రెవిన్యూ సదస్సులలో 2,80,000 ఫిర్యాధులు వచ్చాయని, యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేసి భవిష్యత్తులో ఈ సమస్యలు ఎదురు కాకుండా చూడాలన్నారు. క్షేత్ర స్ధాయిలో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే అవసరమైన చర్యలు తీసుకుంటామని, వాటి పరిష్కారానికి అవసరమైతే చట్ట సవరణకు కూడా వెనుకాడబోమని అన్నారు. సర్వే సెటిల్మెంట్, భూమి రికార్డుల అదనపు సంచాలకులు గోవిందరావు మాట్లాడుతూ బ్రిటీష్ కాలం తరువాత అధునిక పరిజా?నం వినియోగించి చేస్తున్న రీసర్వే విజయవంతం కావాలంటే ప్రతి ఒక్క అధికారి సమస్యలను లోతుగా అవగాహన చేసుకుని పరిష్కారం చూపాలని కోరారు. అందుబాటులో ఉన్న చట్టాలను అవగాహన చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రీసర్వే డిప్యూటీ తాహసీల్దార్ లు దాదాపు 550 మంది సదస్సుకు హాజరయ్యారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ, కేంద్ర కార్యాలయం ఉప సంచాలకులు డిఎల్ బిఎల్ కుమార్, ప్రాంతీయ సంయిక్త సంచాలకులు కెజియా కుమారి, సహాయ సంచాలకులు ఎంవి రంగప్రసాద్, ప్రశాంతి, ఎవిఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

# జిల్లాలో వివిధ రంగాలకు విరివిగా రుణాలు మంజూరు చేసి పశ్చిమగోదావరి జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి.



**సన్న చిన్నకారు రైతులు,**
**నిరుపేదలు,చిరు వ్యాపారులకు**
**మొదటి ప్రాధాన్యను ఇవ్వాలి.**
**జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి**

భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 5 పల్లె వెలుగు బుధవారం జిల్లా కలెక్టరేటు పిజిఆర్ యస్ హాలులో బ్యాంకర్ల సమావేశాన్ని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లా వార్షిక రుణ ప్రణాళికను రూ.24003 కోట్ల లక్ష్యంగా నిర?యించడం జరిగిందన్నారు. ఇందుకు బ్యాంకర్లు రుణాలు మంజూరులో తమ వంతు సహకారాన్ని అందించి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ప్రాధాన్యత రంగాలకు రూ 20,473 కోట్లు రుణాలు లక్ష్యంగా నిర?యించగా వాటిలో తక్కువ కాలవ్యవధి వ్యవసాయ రుణాలకు రూ.8,899 కోట్లుకి గాను 5083 కోట్లు ఇప్పటివరకు మంజూరు చేసారని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ 4,235కోట్లుకి గాను రూ.2,960 కోట్లు మంజూరు చేసారని, వ్యవసాయ సాంకేతిక పరికరాలు తదితరాలకు రూ.1,019 కోట్లు నూరు శాతం మంజూరు చేసారని మిగతా లక్ష్యాలను మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. ఎగుమతులతో కలిపి ఎం.ఎస్.ఎం.ఈ కి రూ.5,295 కోట్లు కి గాను రూ.4,183 కోట్లు మంజూరు చేసారని, ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ.1,025 కోట్లుగా, అలాగే ప్రాధానేతరరంగాలకు రూ.3,530 కోట్ల రుణాలు లక్ష్యంగా నిర?యించడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రుణాల మంజూరు లక్ష్య సాధనలో డిసెంబరు నెలా ఆఖరు నాటికి వివిధ వ్యవసాయ రుణాలు ఇప్పటివరకు ఖరీఫ్ మరియు రబి కి 23,000 మంది లబ్ధిదారులకు సిసిఆర్సి కార్డులు ద్వారా రూ.180 కోట్లు కౌలు రైతులకు రుణాలు మంజూరు చేశారని, ఇంకా ఎక్కువగా లక్ష్య సాధనకు బ్యాంకర్ల సహకరించాలని కోరారు. పిఎంఈజిపి పథకం కింద మిగిలిన పెండింగు లోన్స్ కూడా త్వరిత గతిన రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవలసిందిగా సూచించారు. పి.ఎం విశ్వకర్మ యోజన పథకంకు సాంప్రదాయ వృత్తుల వారికి రుణాలను మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగులో ఉన్న రుణాలు పూర్తి చేయాలని, పీఎం స్వనిధి పథకం కింద పెండింగు దరఖాస్తులు రుణాలను మంజూరు చేయడంలో మరింత చొరవ తీసుకోవాలని అన్నారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డు కింద కూడా విరివిగా రుణాలు ఇవ్వాలి అని గ్రామాలలో అవగాహనా సదస్సులు ద్వారా రైతులకు తెలియచేసి ఎళీళీణాలు మంజూరుకు చక్కని సహకారం అందించాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల రుణ మంజూరులో బ్యాంకర్లు చొరవ చూపాలని, పీఎం సూర్య ఘర్ పథకం కూడా వినియోగించుకుని బ్యాంకులు ద్వారా రుణాలు ఇచ్చేలా చొరవ తీసుకోవాలఅన్నారు. జిల్లాలో డ్రోన్ ద్వారా వ్యవసాయం సంబంధించిన తగిన శిక్షణ ఇచ్చి, సబ్సిడీ ద్వారా రైతులకు ఎళీళీణాలు అందించేందుకు బ్యాంకర్సు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలకు బ్యాంకర్సు తప్పనిసరిగా




హాజరు అయితేనే లక్ష్యాలలో మంచి ఫలితాలు సాధించ గలమని అన్నారు. విద్యా రుణాలు, వ్యవసాయ సదుపాయాలు, స్వానిధి, రివర్సు రుణాలు, ఎంప్లాయి మెంటు జనరేషన్ రుణాలు, పీఎంఈజీపి, విశ్వకర్మ, హార్టికల్చర్ కింద ఫుడ్ ప్రాసెసింగు యూనిట్ల కోసం రుణాల మంజూరు, తదితర అన్ని రకాల పథకాలకు లక్ష్యాలను చేరుకోవాలన్నారు. 2024-25 రుణ ప్రణాళికలో నిర్దేశించిన విధంగా విద్యా, గృహా రుణాల లక్ష్యాలను సాధించలేక పోవడంపై బ్యాంకర్లను తగు కారణాలను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. 2025-26 రుణ ప్రణాళికలను ముందుగా సమగ్రంగా రూపొందించి, అన్ని వర్గాల ప్రజలు మెచ్చే విధంగా నూటికి నూరుశాతం లక్ష్యాలు సాధించేలా అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. బ్యాంకర్ల సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు ఏ.నాగేంద్ర ప్రసాదు, యూబిఐ రీజనల్ మేనేజరు పి.సంగీత కుమారి, ఆర్బిఐ యల్డివో కె.రాజేష్, నాబార్డు డిడియం టి.అనిల్ కాంత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, డిఆర్డిఏ పిడి యం.యస్.యస్. వేణుగోపాల్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.కె.మురళీకృష?, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి కె.అప్పారావు, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్సు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పారవేట పల్లకికి డాక్టర్ నరసింహారెడ్డి కుటుంబ సభ్యుల విశేష పూజలు



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 5 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి ఉత్సవ తెలుపుకు బుధవారం విచ్చేసిన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పారువేట పల్లకికి డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ శివమ్మ దంపతులు వారి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందరరేగా వారి గోత్రనామాలతో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా అర్చకులు తెలుపు ఉభయ దారులను ఘనంగా సత్కరించి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యశ్వంత్ రెడ్డి, డాక్టర్ లక్ష్మిరెడ్డి, డాక్టర్ చంద్రిక తదితరులు పాల్గొన్నారు. అనంతరం పారువేట ఉత్సవాల సందరరేగా డాక్టర్ కుటుంబ సభ్యులు భక్తులకు విశేష అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ శివ నాగేశ్వరమ్మ, డాక్టర్ యశ్వంత్ రెడ్డి, డాక్టర్ హనీషా, డాక్టర్ లక్ష్మిరెడ్డి, డాక్టర్ చంద్రిక, మోహన్ రెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రహదారిలో ప్రమాదం జరిగిన బాధితులకు సహాయం చేయడం మనందరి బాధ్యత,




## డిటిసి ఎస్ శాంత కుమారి

**కర్నూలు పల్లె వెలుగు** కర్నూల్ నగరంలోని 36వ, జాతీయ రోడ్డు మాసోత్సవాలు 20వ, రోజు కొనసాగుతున్నాయి, ఈ కార్యక్రమం డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి ఆదేశాల మేరకు, ఆర్టీవో ఎల్ భరత్ చావన్ పర్యవేక్షణలో, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కే రవీంద్రబాబు, ఎం వి సుధాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో బుధవారం కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల లోనీ, పాత లెక్చలర్ గ్యాలరీలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా (గుడ్ సమారిటన్) అనే కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎంహెచ్వో డాక్టర్ శాంతి కళ, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ లు హాజరయ్యారు, ఈ సందర్భంగా ( గుడ్ సమారిటన్ ) అంటే ఆపదలో ఉన్న వారికి సహాయం చేసే వ్యక్తి అని అర్థం, ఈ అంశంపై డి... శాంతకుమారి, ఆర్టీవో ఎల్ భరత్ చవాన్ లు మాట్లాడుతూ, డాక్టర్లకు హాస్పిటల్లో ఉన్న రోగుల బంధువులకు వివరించలని, కర్నూల్ లోని పలు ప్రైవేట్ హాస్పిటల్ ల డాక్టర్లకు తెలియజేశారు. అవి ఏమనగా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు సంఘటన స్థలంలో ఉన్న ఎవరైనా సరే సహాయకుడు బాధ్యతగా అంబులెన్స్ ను పిలిపించి హాస్పిటల్ కు తరలించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రహదారి ప్రమాదాల్లో గంటకు ఒకరు, ఇద్దరు చొప్పున బలి అవుతున్నారు. రహదారి పైన ప్రమాదం జరిగినపుడు, ప్రమాద బాధితులను రక్షించడంలో మొదటి 60 నిమిషాలు ప్రమాద తీవ్రతను తగ్గించ డానికి, మరియు మరణాలు తగ్గించడానికి చాలా కీలకమైనవి.

రహదారి ప్రమాదం జరిగిన వెంటనే ఆ ప్రాంతంలో సంచరిస్తున్న వారెవరైనా బాధితులకు సహాయం చేసి హాస్పిటల్ కు తీసుకువెళ్ళటానికి సంకోచిస్తారు. సహాయం చేసిన వారిని కూడా మెడికో లీగల్ కేసులో భాగంగా పోలీసులు, హాస్పిటల్ సిబ్బంది ఇబ్బంది పెడతారనే భయంతో చాలా మంది సహాయం చేయడానికి కూడా సంకోచిస్తారు. రహదారి ప్రమాదాల్లో సహాయం చేసే వారికి రక్షణ కల్పించడానికి భారత ప్రభుత్వం నూతన చట్టం తెచ్చిందని వారు అన్నారు, ప్రాణాంతక రహదారి ప్రమాదాలలో, క్షతగాత్రులను గోల్డెన్ అవర్ సమయంలో ఆసుపత్రి లేదా ట్రామా కేర్ సెంటర్ కు తరలించి, తగిన చికిత్సను అందించడం ద్వారా, ప్రాణాలను కాపాడిన, ప్రాణదాతలకు, ప్రభుత్వం ద్వారా 5 వేల నగదు మరియు సర్టిఫికేట్ అందించబడుతుందని తెలిపారు. ఈ ... 2021 ... 202... ఉంటుంది... ... క్షతగాత్రులను రక్షించిన ప్రాణదాత, సంఘటన వివరాలను సమీప పోలీస్ స్టేషన్లో లో తెలియపర్చాలి. సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారి ( సి.ఐ. లేదా ఎస్.ఐ ) ప్రాణదాత యొక్క పేరు, మొబైల్ నెంబరు, అడ్రసు ప్రమాదం జరిగిన ప్రదేశం, సమయం మరియు తేది, క్షతగాత్రుల ప్రాణాలను కాపాడిన విధానం మొదలగు వివరాలతో ప్రాణదాతకు రశీదు ఇవ్వడం జరుగుతుంది. అంతేకాకుండా, అట్టి రశీదు కాపీని జిల్లా కలెక్టర్, కర్నూలు చైర్మన్ గా గల పరిశీలన కమిటీకి పంపబడుతుంది. ఈ కమిటీలో కర్నూలు జిల్లా పోలీస్ కమీషనర్ / జిల్లా ఎస్పీ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, జిల్లా ఉప రవాణా కమీషనర్ (సభ్య కార్యదర్శి) సభ్యులుగా ఉంటారు. ఒకవేళ ప్రాణదాత క్షతగాత్రులను నేరుగా ఆసుపత్రిలో చేర్పించి, సమయాభావం వలన సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వకపోతే, సంబంధిత ఆసుపత్రి యాజమాన్యం పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాలి. సమాచారం అందుకున్న పోలీసు ... ప్రాణదాతకు రశీదు పంపుతూ ... పరిశీలన కమిటికి రశీదు కాపీని పంపాలి. జిల్లా స్థాయి కమిటి, ధరఖాస్తులను పరిశీలించి, ఆమోదించిన ధరఖాస్తులను

## రహదారులను పరిశుభ్రంగా ఉంచాలి

### నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు




**కర్నూలు పల్లె వెలుగు** నగరంలో రహదారులతో పాటు ఇరువైపులా పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన 19వ వార్డు జోహరపురం రహదారి, చంద్రశేఖర్ నగర్, సరస్వతి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పలు రహదారి, మురుగు కాలువల సమస్యల ప్రదేశాలను పరిశీలించారు. అంతకన్నా ముందు కొండయ్యగేట్, గాంధీనగర్, ధర్మపేట కాలనీల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. అలాగే కొండారెడ్డి బురుజు సమీపంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రహదారులపై ... పనులు ... అక్కడి నుండి తరలించాలని సూచించారు. మురుగు కాలువల్లో పూడికతీత పనులు మరింత పకడ్బందీగా నిర్వహించాలని, ఏ కాలనీలో జాప్యం చేయకుండా చూడాలని ఆదేశించారు. అన్న క్యాంటీన్ల వద్ద శుభ్రత పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారుడు హుస్సేన్, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# వెల్లటూరులో జర్మన్ బృందం పర్యటన





## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల సందర్శన

**కడప చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 5 నంది పత్రిక:** జర్మన్ కు చెందిన జాతీయ బ్యాంక్ కేఎఫ్‌డబ్ల్యూ ప్రతినిధి బృందం బుధవారం 5వ తేదీన జిల్లాలోని పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామంలో పర్యటించి ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించింది జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల పరిశీలనలో భాగంగా ఈ నెల 3 వ తేదీ నుండి 7 వరకు చేస్తున్న పర్యటనలో భాగంగా బుధవారం వెల్లటూరులో మెంటార్ , ఇంటర్న్ మరియు రైతు హరిప్రియ పొలంలోని ఐజీజీఏఆర్ఎల్ (ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రో ఎకాలజీ రిసెర్చ్ అండ్ లెర్నింగ్ సెంటర్ యొక్క ప్రయోగాత్మక ప్లాట్‌ను సందర్శించారు. విదేశీ బృందానికి చెందిన మార్క్ ప్రీన్, అన్నా బెరెజోవ్‌స్కాజా, సంగీత అగర్వాల్, సెర్గీ నాబూర్ తదితరులు ఈ బృందంలో ఉన్నారు. ఈ బృంద సభ్యులు హరిప్రియ పొలంలో విత్తన గుళికల విధానాన్ని ఉపయోగించి వేసిన అలసంద ప్రయోగాత్మక ప్లాట్‌ను పరిశీలించి ప్రయోజనాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులు విత్తన గుళికల తయారీ విధానాన్ని డెమో పద్ధతిలో ప్రత్యక్షంగా ప్రదర్శించి వాటి ప్రయోజనాలను వివరించారు. విత్తన గుళికల విధానం వల్ల విత్తనాలు 6 నెలల వరకు జీవంతో ఉండి, తక్కువ తేమలో (కనీసం 10-15 మి.మీ.) కూడా మొలకెత్తే సామర్థ్యం పెరుగుతుందని, అధిక ఉష్ణోగ్రతలు, తక్కువ వర్షపాతం, మరియు వ్యాధి-పురుగు నిరోధకతకు విత్తన గుళికలు ఎంతో తోడ్పడతాయని రైతులు బృంద సభ్యులకు వివరించారు. ఈ బృందం గంగిరెడ్డిపల్లి లోని రైతు సేవా కేంద్రం ను సందర్శించి కేంద్రం ద్వారా రైతులకు అందుతున్న సేవలను, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహానికి ... చర్యలను అడిగి ... తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ సీనియర్ అధికారులు, జి. మురళీధర్, అకాడమీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివారెడ్డి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమా ర్, అదనపు డీపీఎం వసంత కుమారి, థిమాటిక్ లీడ్ లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

# రామకృష్ణ డిగ్రీ



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 05 . పల్లె వెలుగు** ):శ్రీరామకృష? డిగ్రీ కళాశాల". కళాశాలలో ఎంట్రప్రెన్యూర్‌షిప్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. 04.10 పోటీదారు విశ్లేషణ. ప్రారంభ వ్యవస్థాపకుల కోసం పద్ధతులు. "ముఖ్య అతిథి పి.శ్రవణ్ కుమార్ అతను ఏడు పుస్తకాలను ప్రచురించాడు మరియు అతను 250 కి పైగా పుస్తకాలు చదివాడు. మరియు అతను చాలా పుస్తకాలపై పరిశోధన చేశాడు. పి. శ్రావణ్ కుమార్ ఇంటర్న్‌షిప్ మరియు మార్కెటిం...గ్ గురించి చాలా ఆసక్తికరమైన మరియు విలువైన విషయాన్ని చెప్పారు. ఎలా పని చేయాలో తెలుసుకోవడానికి ఇంటర్న్‌షిప్ ఉపయోగపడుతుంది. మరియు ఇది మాకు ... మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలను అందిస్తుంది... (గ్రూప్ డిస్కషన్‌కు కొత్తగా ఉన్నప్పుడు, మన కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు బాడీ లాంగ్వేజ్‌ని మెరుగుపరచుకోవచ్చు) మరియు ఈ రోజుల్లో వ్యక్తిగత ఎంటర్‌ప్రెన్యూయర్‌లందరూ 64 కోట్ల పెట్టుబడి కంటే ఎక్కువ రియల్ ఎస్టేట్ వంటి స్వంత వ్యాపారాన్ని చేస్తున్నారు మరియు రామకృష? కళాశాల మా కంపెనీకి ఉత్తమ భాగస్వామి అని ఆయన అన్నారు. ఆ రోజుల్లో కార్పొరేషన్ అనేది చాలా తక్కువ ప్రక్రియ, కానీ ఇప్పుడు అధునాతన సాంకేతికత కారణంగా పనులు సులభంగా మరియు తక్కువ వ్యవధిలో జరుగుతున్నాయి. అతను ఎక్కువగా మహిళా వ్యాపారాలను మరియు వ్యాపార ఆలోచనలను ప్రోత్సహిస్తాడు. లింగ భేదం లేదు. అందరూ సమానమే. మరియు అనేక భావన పోటీదారుల విశ్లేషణ గురించి, ప్రజలు దృశ్యమానత మరియు దాని లక్షణాల గురించి తెలుసుకోవడం ద్వారా వస్తువును ఆకర్షించగలరు. ఇప్పుడు ఈ తరం టెక్నాలజీలో వేగంగా దూసుకుపోతోంది మరియు వారు సులభంగా అక్కడకు మారవచ్చు. స్వోట్ విశ్లేషణ ప్రపంచంలోనే అత్యుత్తమ మార్కెటింగ్ నైపుణ్యం. ఏ రంగంలోనైనా మార్కెటింగ్ నైపుణ్యాలు మరియు అభివృద్ధి అవకాశాల గురించి అతను మరింత చెప్పాడు.

## కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్టానికి మొండి చెయ్యి: ఏపీ కౌలు రైతు సంఘం-:



**పాములపాడు ఫిబ్రవరి 4 పల్లె వెలుగు** – పాములపాడు బస్టాండ్ లోని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏఐకేఎస్ ఆల్ ఇండియా పిలుపులో భాగంగా కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరిగిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నరసింహ నాయక్, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి.స్వామన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్.బాలయ్య లు అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు, కార్మికులకు ఏమాత్రం ఉపయోగం పడేటట్లు లేదనీ, ఈ బడ్జెట్ మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. బడ్జెట్ పెంచకుండా ఉపాధి కూలీలకు పని దినాలు ఎలా పెంచుతారనీ, కూలి ఎలా పెంచుతారనీ, రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదనీ, స్వామినాథన్ సిఫారసు మేరకు అన్ని పంటలకు మద్దతు ధర ఇచ్చి, ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంటులో ప్రవేశపెట్టే బడ్జెట్ కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, జనసేన పార్టీ నాయకుడు జి. సాయికృష?,,రైతు సంఘం మండల నాయకులు రంగస్వామి, ఆనంద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలను పరిశుభ్రంగా ఉంచండి.





## తడి, పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 5 పల్లె వెలుగు** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని, తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం 22 వ వార్డులోని రాళ్ళపల్లి కూడలి, ఎల్.బి.నగర్, పద్మావతి నగర్, సరస్వతి నగర్, మునిరెడ్డి నగర్, తదితర ప్రాంతాల్లో హెల్త్, ఇంజనీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి కమిషనర్ తనిఖీలు నిర్వహించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. పక్కనే ఉన్న సచివాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల్లో సిబ్బందికి, ప్రజలకు మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. సచివాలయాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. రెసిడెన్స్ అసోసియేషన్ నాయకులు, ప్రజలకు తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇస్తే కలిగే ప్రయోజనాల గురించి కమిషనర్ స్వయంగా వివరించారు. నగరంలో ప్రజలు తమ సమస్యలను తెలిపితే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ప్రతి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చి నగర శుభ్రతకు సహకరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. మహేష్, లలిత, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ఆర్. ఐ. రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

## చోరీ కేసులను త్వరగతిన చేదించిన మర్రిపాడు పోలీస్..

### నిందితులను పట్టుకున్న మర్రిపాడు ఎస్.ఐ కాసుల శ్రీనివాసులు,సిబ్బంది

### ఎస్ఐను అభినందించిన జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, డీఎస్పీ,సీఐ.

**మర్రిపాడు ఫిబ్రవరి 05 పల్లె వెలుగు:** మర్రిపాడు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇటీవల వరుస దొంగతనాలు జరిగిన నేపథ్యంలో వాటిని మర్రిపాడు ఎస్సై కాసుల శ్రీనివాసరావు తన పై స్థాయి ఉన్నతాధికారులైన నెల్లూరు జిల్లా ఎస్పీ కృష? కాంత్,డి.ఎస్.పి



# వెల్లటూరులో జర్మన్ బృందం పర్యటన





## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల సందర్శన

కడప చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 5 పల్లె వెలుగు జర్మన్ కు చెందిన జాతీయ బ్యాంక్ కేఎఫ్‌డబ్ల్యూ ప్రతినిధి బ ృందం బుధవారం 5వ తేదీన జిల్లాలోని పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామంలో పర్యటించి ప్రక ృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించింది జిల్లాలోని ప్రక ృతి వ్యవసాయ క్షేత్రాల పరిశీలనలో భాగంగా ఈ నెల 3 వ తేదీ నుండి 7 వరకు చేస్తున్న పర్యటనలో భాగంగా బుధవారం వెల్లటూరులో మెంటార్ , ఇంటర్న్ మరియు రైతు హరిప్రియ పొలంలోని ఐజీజీఏఆర్ఎల్ (ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రో ఎకాలజీ రిసెర్చ్ అండ్ లెర్నింగ్ సెంటర్ యొక్క ప్రయోగాత్మక ప్లాట్‌ను సందర్శించారు. విదేశీ బ ృందానికి చెందిన మార్క్ ఫ్రీన్, అన్నా బెరెజోవ్‌స్కాజా, సంగీత అగర్వాల్, సేర్వి నాబూర్స్ తదితరులు ఈ బ ృందంలో ఉన్నారు. బ ృంద సభ్యులు హరిప్రియ పొలంలో విత్తన గుళికల విధానాన్ని ఉపయోగించి వేసిన అలసంద ప్రయో గాత్మక ప్లాట్‌ను పరిశీలించి ప్రయోజ నాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులు విత్తన గుళికల తయారీ విధానాన్ని డెమో పద్ధతిలో ప్రత్యక్షంగా ప్రదర్శించి వాటి ప్రయోజనాలను వివరించారు. విత్తన గుళికల విధానం వల్ల విత్తనాలు 6 నెలల వరకు జీవంతో ఉండి, తక్కువ తేమలో (కనీసం 10-15 మి.మీ.) కూడా మొలకెత్తే సామర్థ్యం పెరుగుతుందని, అధిక ఉషో?గ్రతలు, తక్కువ వర్షపాతం, మరియు వ్యాధి-పురుగు నిరోధకతకు విత్తన గుళికలు ఎంతో తోడ్పడతాయని రైతులు బ ృంద సభ్యులకు వివరించారు. ఈ బ ృందం గంగిరెడ్డిపల్లి లోని రైతు సేవా కేంద్రం ను సంద ర్శించి కేంద్రం ద్వారా రైతులకు అందుతున్న సేవలను, ప్రక ృతి వ్యవసాయ ప్రోత్సాహానికి తీసుకొంటున్న చర్యలను సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ సీనియర్ అధికారులు, జి. మురళీధర్, అకాడమీ అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ శివారెడ్డి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమా ర్, అదనపు డీపీఎం వసంత కుమారి, థిమాటిక్ లీడ్ లు ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది, మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ హెల్త్ సెంటర్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే





పాములపాడు ఫిబ్రవరి 4 పల్లె వెలుగు - పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో నూతన హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పూజలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పాల్గొనడం జరిగింది. వేంపెంట గ్రామంలో ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కి పూల బొకేలు చేతికి అందించి, మేళ తాళాలతో మాజీ సర్పంచ్ టేకూరీ.రామసుబ్బమ్మ , నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం భూమిపూజ కార్యక్రమం లో పాల్గొని, తర్వాత గ్రామ సమస్యలు తెలుసుకొని తొందరలోనే అన్నిటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య హామీ ఇచ్చారు. సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు ప్రభుత్వ వైద్యశాలకు స్థలం ఇవ్వాలని అడిగిన వెంటనే స్థలదాత రామక ృష? విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ శుభ సందరరేగా వచ్చిన వారందరికీ స్వీట్లు, కాఫీలు,టీలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు మాంద్ర.సురేంద్రనాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వై.మాణికమ్మ, మండల కన్వీనర్ జి.రవీంద్రరెడ్డి,నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డిసి) ఆర్లాడే,ఎంపీటీసీ నాగలక్ష్మమ్మ, మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు,స్థల దాత రామక ృష?,బోనాల భాస్కర్, వేమారెడ్డి,కుటుంబ రావు, చిరంజీవి,మధుసూదన్ గౌడ్, నాగేశ్వరనాయక్, రామచంద్రుడు, మణిరాజు,లక్ష్మన్న, దార ప్రసన్న,జనసేన శేషు, సుబ్బారావు,రాజేష్,బోనపల్లె వినయ్,చిన్న హుస్సేనయ,ప్రసాద్, ఆంథోనీ,ఈశ్వరయ్య,కిరణ్,చంద్ర,రాధ క ృష?, లక్ష్మీకాంతారెడ్డి,హరినాథ రెడ్డి, బండ్లమూరి. వెంకటేశ్వరరావు, జూపాడుబంగ్లా మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, పిహెచ్సి వైద్యాధికారిణి ఈ.వీ.నాగలక్ష్మి దేవి, ఆత్మకూరు రూలర్ సీఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై- కే. సురేష్ బాబు, మాజీ ఎంపీటీసీ లక్ష్మీకాంత్ రెడ్డి, మోహన్ గౌడ్, ఆదిరెడ్డి, వార్డ్ మెంబర్ గంట. రమేష్, వార్డ్ నెంబర్ లెనిన్ బాబు, బాలస్వామి, ధర్మవరం మల్లికార్జున నాయుడు, నెమలి రమణారెడ్డి, వై.దానమయ్య, గంట.మధు సుధాకర్ వెంకటేశ్వర్ రెడ్డి చాకలి వెంకటసుబ్బయ్య గొల్ల బుజ్జి ఎర్రసాని.వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబర్ ఏసేపు, చంద్రశేఖర్ గౌడ్, రామ్మోహన్ రెడ్డి, చంద్ర గౌడ్, స్వామి నాయుడు, గోపాల్ ఆచారి, శంకరాముల నాయ,క్ ఉసేని, గంగల నాగిరెడ్డి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రూ.8 కోట్లతో బూదిలి వంతెన నిర్మాణం







**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**రూ.కోటీ 14 లక్షలతో నిర్మించిన మేరెడ్డిపల్లిలో బీటీ రోడ్డు ప్రారంభించిన మంత్రి**

**ఇచ్చిన హామీని నెరవేర్చా...మేరెడ్డిపల్లికి రోడ్డునిర్మించా..**

**గోరంట్లలో రూ.6 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం**

**సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు**

**అభివృద్ధిపై చర్చకు రెడీ : మంత్రి సవిత**

అనంతపురం(పెనుకొండ) చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 5 పల్లె వెలుగు త్వరలో రూ.8 కోట్లతో బూదిల వంతెన నిర్మాణం ప్రారంభించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్రంలో, నియోజక వర్గంలో జరుగుతున్న అభివ ృద్ధిపై తాను చర్చకు సిద్ధమని వైసీపీ నాయకులకు మంత్రి సవాల్ విసిరారు. గోరంట్ల మండలంలో మే రెడ్డిపల్లిలో కోటీ 14 రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును బుధవారం మంత్రి సవిత ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడి ఆశీస్సులతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూ సీఎం పవన్ నేత ృత్వంలో రాష్ట్రమంతటా అభివ ృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. గోరంట్ల మండలంలో రూ.6 కోట్ల ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామన్నారు. గోకులాల షెడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబునాయుడు నేత ృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని, ఉచిత ఇసుక, మహిళలకు మూడు ఉచితగ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. జగన్ చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దుచేశామన్నారు. నిరంతరం అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామన్నారు. త్వరలో 8 కోట్లతో బూదిలి వంతెన నిర్మించబోతున్నట్లు మంత్రి సవితతెలిపారు.

**అభివ ృద్ధిపై చర్చకు రెడీ** జగన్ అయిదేళ్ల పాలనలో, సీఎం చంద్రబాబునాయుడు ఏడు నెలల కాలంలో చేపట్టిన అభివ ృద్ధిపై చర్చకు తాను సిద్ధమని మంత్రి సవిత స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగానైనా, నియోజక వర్గస్థాయిలోనైనా అభివ ృద్ధిపై చర్చకు తాను రెడీగా ఉన్నానన్నారు. రాజకీయ స్వలాభంతో కొన్ని వలస పక్షులు వస్తూ,పోతుంటాయని, ఈ విషయం తెలిసే నియోజక వర్గ ప్రజలు తనకు అత్యధిక మెజార్టీ ఇచ్చారని తెలిపారు. జగన్ అసమర్థ పాలనను చూసే ప్రజలు వైసీపీకి 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. గత అయిదేళ్లపాలనలో జగన్ రెడ్డి ఏనాడూ మీడియా ముందుకు రాని విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధి తాళలేక జగన్ అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. జగన్ అసమర్థతను చూసి వైసీపీకి చెందిన కీలక నేతలంతా ఆ పార్టీ నుంచి బయటకొస్తున్నారని ఓ ప్రశ్నకు మంత్రి సమాధానం తెలిపారు. కొందరు నేతలు వేరే పార్టీలోకి చేరితే, ఇంకొందరు రాజకీయ సన్యాసం తీసుకుంటున్నారని తెలిపారు.

**రోడ్డు నిర్మించి మీ గ్రామానికి వచ్చా.** అంతకు ముందు మేరెడ్డిపల్లిలో రూ.కోటీ 14 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందరరేగా మంత్రి సవిత గారు గత ఎన్నికల ప్రచార సమయంలో మేరెడ్డిపల్లికి వచ్చినప్పుడు గ్రామస్తులు రోడ్డు వేయాలని కోరిన విషయాన్ని గుర్తుచేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, బీటీ రోడ్డు నిర్మించి గ్రామానికి వచ్చినట్లు మంత్రి తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలకు త్వరలోనే పరిష్కారాలు చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గోరంట్ల మండల కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..




## గిరిజన సంక్షేమంపై ప్రజాపాలన ప్రత్యేక దృష్టి

### - మంత్రి సీతక్క,ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్



పల్లె వెలుగు వ్యవసాయ విలేఖరి ఫిబ్రవరి 5:- మాసాబ్ ట్యాంక్ లోని దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్లో గిరిజన ఎమ్మెల్యేలతో సమీక్షా సమావేశం నిర్వహించాం. గిరిజన,ఆదివాసీ సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. పోడు భూముల సమస్య,ఐటీడీఏ బలోపేతం,నీటిపారుదల అంశాలపై సీఎం గారితో చర్చించే అంశాల పై ప్రత్యేక సమావేశం... ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్,ఎమ్మెల్యేలు మురళీ నాయక్,రాందాస్ నాయక్,కోరం కనకయ్య,వేడ్మా బొజ్జు,జారే ఆదినారాయణ,అనిల్ జాదవ్,పాయం వెంకటేశ్వర్లు,తెల్లాం వెంకట్ రావు,కోరం కనకయ్య,కోవ లక్ష్మి ,ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్,గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్,గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు....



# గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం





**- గూడెం లోనే వైద్య సేవలు అందించేందుకు కృషి**

**- శివపురం గూడెంలో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య..**

కొత్తపల్లి పల్లె వెలుగు గిరిజనులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం క ృషి చేస్తుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం మండలంలోని శివపురం గూడెంలో ఐటీడీఏ డీఈ షేక్ రియాజుద్దీన్, గోకవరం వైద్యుడు విజయేంద్రల ఆధ్వర్యంలో ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతానికి సమీపంలోని గిరిజన గూడెలంలోని గిరిజనులకు మెరుగైన వైద్యసేవలు అక్కడే అందించేందుకు ఐటీడీఏ సంస్థ, ప్రభుత్వం సమన్వయంలో గూడెంలో ఆరోగ్య ఉప కేంద్రాని నిర్మించనుందన్నారు. ఐటీడీఏ సంస్థ పర్టిక్యూలర్లీ వర్నుండబుల్ ట్రైబల్ గ్రూప్స్(పీవీటీజీ) మిషన్ నుంచి కంజర్వేషన్ కమ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్(సీసీడీపీ) నిధుల నుంచి ఈ భవన నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. రూ.55 లక్షల వ్యయంతో గిరిజనులకు వైద్యసేవలు అందించేందకు ఈ" భవనాన్ని నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచు చంద్రశేఖర్ యాదవ్, తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ మేరి, ఐటీడీఏ ఏఈ ప్రదీప్, ఐటీడీఏ ఏపీఓం రాజునాయక్, ఎర్రమఠం వైద్యుడు జబీర్ భాషా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మహమ్మద్ జుబేర్, హౌసింగ్ ఏఈ పాండురంగనాయక్, తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 12 నుండి 15 వరకు తుడాలో ఎల్.ఆర్.ఎస్., బి.పి.ఎస్. మేళా.

తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 5 పల్లె వెలుగు తిరుపతి పట్టణాభివ ృద్ధి శాఖ(తుడా) ఆధ్వర్యంలో ఈనెల 13,14,15 తేదీల్లో మేళా నిర్వహించనున్నట్లు ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2020 పెండింగ్‌లో ఉన్న ఎల్.ఆర్.ఎస్. (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ 2020), 2019 బి.పి.ఎస్. (బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ 2019) కు సంబంధించి పెండింగ్ లో ఉన్న వాటిని పరిష్కరించేందుకు మరో అవకాశం ఇస్తున్నామని తెలిపారు. ఇందుకోసం ఫిబ్రవరి 13,14,15 తేదీలలో పెండింగ్‌లో ఉన్న అన్ని ఎల్.ఆర్.ఎస్., బి.పి.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికి ఈ ప్రత్యేక మేళా నిర్వహించనున్నామని తెలిపారు. కావున దరఖాస్తుదారులు, ఎల్.టి.పి.లు ఫిబ్రవరి 13 నుండి15 వరకు ఉదయం 10 నుండి 6 గంటల వరకు తుడా కార్యాలయాన్ని సందర్శించి ఈ దరఖాస్తులను పరిష్కరించుకోవాలని ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య ఆ ప్రకటనలో తెలిపారు.



# పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ను సందర్శించిన ఎమ్మెల్యే.



జూపాడు బంగ్లా, ఫిబ్రవరి :5 పల్లె వెలుగు ): నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండలంలోని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ను నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయ సూర్య బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా నీ టి పారుదల శాఖ తెలుగు గంగా ఈ, డి ఈ, ఏఈ ల ను పోతిరెడ్డిపాడు నుండి బానకచర్ల హెడ్ రెగ్యులేటర్ కు విడుదల అవుతున్న నీ టి వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. శ్రీశైలం మిగులు జలాలు ఎంతవరకు రెగ్యులేటర్ నుండి విడుదల చేస్తారని వారిని అడిగారు. రైతుల పంటలు చేతికొచ్చే దశలో ఉన్నాయి కనుక నీటిని పోతిరెడ్డిపాడు ద్వారా వానకచర్ల హెడ్ రెగ్యులేటర్ కు విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, పోతులపాడు గ్రామం మాజీ సర్పంచ్ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సత్రాలవారితో సమావేశం



శ్రీశైలం ఫిబ్రవరి 5 పల్లె వెలుగు 19 నుండి మార్చి 1వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారి శ్రీ ఎం. శ్రీనివాసరావు ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీమతి డి. నాగజ్యోతితో కలిసి (05.02.2025) స్థానిక సత్రాలవారితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎస్.ఆర్.బి.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీ రాంభూపాల్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముందుగా కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ సత్రాల నిర్వాహకులు అందరు కూడా భక్తులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. బ్రహ్మోత్సవాలలో క్షేత్రాన్ని సందర్శించే భక్తుల ప్రతీరోజు పెరుగుతోందని చెబుతూ ఈ సంవత్సరం కూడా గత సంవత్సరం కంటే భక్తులు అధిక సంఖ్యలో దర్శించే అవకాశం ఉందన్నారు. అన్ని ఏర్పాట్లను కూడా దేవస్థానం 20 శాతం నుంచి 30 శాతం దాకా పెంపుదల చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అన్నిసత్రాల వారు కూడా గత సంవత్సరం కంటే కూడా అదనంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అన్ని సత్రాల వారు కూడా సేవాద ృక్పథంతో భక్తులకు సేవలు అందించాలన్నారు. దేవస్థానం కూడా సత్రాల వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో భక్తుల సంఖ్య అత్యధికంగా ఉంటుందని, వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయన్నారు. అందుకే అన్ని సత్రాల వారు కూడా వారికి కావలసిన సరుకులు, ఇతర సామాగ్రి మొదలైనవాటిని బ్రహ్మోత్సవాల ప్రారంభంకంటే ముందుగానే కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రతీ సత్రం వారు కూడా శుచీశుభ్రతలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సత్ర ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. బ్రహ్మోత్సవాలలో భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది కాబట్టి అన్ని సత్రాల వారు కూడా తగినంత మేరకు చెత్తకుండీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. చెత్తాచెదారాలను చెత్తకుండీలలో మాత్రమే వేయాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్త చెదారాలను తొలగించే ఏర్పాట్లు వుండాలన్నారు. భద్రతా చర్యలలో భాగంగా అన్ని సత్రాల వారు కూడా తగినంత స్థాయిలో సి.సి. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అన్ని సి.సి. కెమెరాలు కూడా సజావుగా పనిచేసే విధంగా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.



# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి.

వెలుగోడు ఫిబ్రవరి 05 పల్లె వెలుగు వెలుగోడు పిఎస్ పరిధిలో వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మ ృతి చెందిన ఘటన బుధవారం వెలుగు చూసింది. వెలుగోడు మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన భాష్యం బాలయ్య గౌడ్ వయసు 70 సంవత్సరాలు ఉండవచ్చు మ ృతదేహం వెలుగోడు సమీపంలో లభ్యమయింది పక్కనే పురుగుల మందు డబ్బా ఉండడంతో ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు కాగా ఆరు నెలల క్రితం తన భార్య మ ృతి చెందడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు



## కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలకు సిద్ధం...

### కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. సిఐటియు డిమాండ్...




వెలుగోడు ఫిబ్రవరి 05 . పల్లె వెలుగు : వెలుగోడు మండలం సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు ఆఫీసు నుండి ర్యాలీగా బయలుదేరి తహశిల్దార్ కార్యాలయం ఎదురుగా ధర్నా చేసి తహశిల్దార్ గారికి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు వి నాగమోహన్, మండల నాయకులు మహమ్మద్ రఫీ వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గానికి అనుకూలంగా ఉన్న చట్టాలను రద్దుచేసి కార్మిక వర్గానికి వ్యతిరేకమైన నాలుగు కోడ్ లను తీసుకొని వచ్చి కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. స్వతంత్ర పోరాటం ముందు నుండి స్వతంత్ర పోరాటం తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్దాక్షిణ్యంగా రద్దుచేసి పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొని వచ్చి కార్మికుల వర్గానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్న బిజెపి మొండి వైఖరి నశించాలని బిజెపి అధికారంలోకి వస్తే కార్మికులకు ఉద్యోగులకు వ్యవసాయ కార్మికులకు రైతులకు అందరి సంక్షేమాన్ని ద ృష్టిలో పెట్టుకుని పాలకొనసాగిస్తామని వాగ్దానం చేశారు. అధికారంలోకి వచ్చి కొంతమంది సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇప్పటికీ ఈ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని మరిచారు గిట్టుబాటు ధర చట్టం పార్లమెంటులో అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకంలో నిధులు పెంచి 200 రోజుల పని దినాలు చేసి 600 రూపాయలు కూలీ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఉన్న స్కీం వర్కర్స్ (అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, వివోఏ) లాంటి కార్మికుల కు కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, రాజకీయ, అధికారుల వేధింపులు ఆపాలని కోరుతున్నాము. ఉద్యోగ భద్రత గ్రాడ్యుటి అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసంఘటితంగా కార్మికులకు సమగ్ర వేతన చట్టం తీసుకొని రావాలని వారు కోరారు. కనీస వేతనం అడిగే చట్టం సమ్మె హక్కు చట్టం ఉద్యోగ భద్రత ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం పని గంటల చట్టం ఇలాంటి చట్టాలను రద్దుచేసి కార్మిక వర్గానికి ద్రోహం చేసిన బిజెపిని ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఎప్పుడు నమ్మరని ప్రభుత్వం విస్తారమైన ప్రజల యొక్క సంక్షేమాన్ని కాపాడాలి తప్ప కొద్ది మంది సంక్షేమానికి ప్రభుత్వం పని చేస్తుందని భవిష్యత్తులో తగిన మూల్యం ఈ ప్రభుత్వం చెల్లిస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ క ృష? నబి రసూల్ మోదీన్ వలి రహంతుల్లా దేవరాజు శివ క ృష? ముర్తు జావలి కరిముల్లా నూరుల్లా భాష బడేసా మరియు సిఐటియు నాయకులు పాల్గొన్నారు

## ఈశ్రమ్ కార్డుల రిజి స్ట్రేషన్ ను వేగవంతం చేయండి



కొత్తపల్లి పల్లె వెలుగు గ్రామీణ ప్రాంతాలలో ఈశ్రమ్ కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపీడీఓ మేరి సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రతి కార్మికుడు ఈశ్రమ్ కార్డుతో కలిగే ప్రయోజనాలను వివరించి రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ఈ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్డు పొందడం ద్వారా కూలీలు ఎక్కడైనా ఉపాధిని సులభంగా పొందవచ్చునన్నారు. ఈ శ్రమ్ పోర్టల్లో నమోదైన ప్రతి కార్మికుడికి రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా ఉంటుందని అన్నారు. ఇందులో నమోదైన కార్మికుడు ప్రమాదానికి గురై మరణం లేదా పూర్తి అంగవైకల్యం సంభవించినప్పుడు రూ.2 లక్షలు. అదేసమయంలో కార్మికుడు పాక్షికంగా అంగవైకల్యం కలిగి ఉంటే ఈ బీమా పథకం కింద లక్షరూపాయలకు అర్హులవుతారన్నారు. ప్రతి కార్మికుడు తప్పకుండా ఈశ్రమ్కార్డు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ఈఓఆర్డీ పార్థసారథి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఏకాగ్రతే విజయానికి సోపానం

### సమయ సద్వినియోగంతో మంచి ఫలితాలు

### మహానంది మండలంలో డీఈవో జనార్ధన్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు

### ఎస్. ఎస్. సి విద్యార్థులకు దిశా నిర్దేశం



మహానంది ఫిబ్రవరి 5 పల్లె వెలుగు . విద్యార్థులు ఏకాగ్రతతో చదివి సమయాన్ని సద్వినియోగం చేసుకోగలిగితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని నంద్యాల జిల్లా విద్యాధికారి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మహానంది మండలం గాజులపల్లె,గోపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు.గాజులపల్లెలో ఉదయం ఎస్.ఎస్.సి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు.ప్రధానోపాధ్యాయురాలు రవణమ్మ,ఉపాధ్యాయులు రమేష్ ,వెంకటేశ్వర్లుతో పదవ తరగతి విద్యార్థుల విజయానికి ఉపకరించే 100 రోజుల ప్రణాళిక అమలు గురించి మాట్లాడారు.అనంతరం ఆయన గోపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రార్థనా సమయానికి చేరుకున్నారు.విద్యార్థులు ఉపాధ్యాయుల సమయపాలన పరిశీలించారు.ప్రధానోపాధ్యాయులు భాస్కర్ తో పదవ తరగతి విద్యార్థుల ప్రగతిపై మాట్లాడి తగు సూచనలు ఇచ్చారు.



పుస్తక పఠనానికి ప్రాధాన్య మిచ్చి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. డీఈఓ సందర్శించిన రెండు పాఠశాల పనితీరుపై సంత ృప్తి వ్యక్తం చేసినట్లు మహానంది మండల విద్యాధికారి ఎం.రామసుబ్బయ్య తెలిపారు.

## హస్త కళలలో మహిళలు నైపుణ్య పెంపొందించుకోవాలి జాయింట్ కలెక్టర్

### టి రాహుల్ కుమార్ రెడ్డి




నరసాపురం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 5 పల్లె వెలుగు హస్తకళలలో మహిళలు నైపుణ్యం పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు బుధవారం నరసాపురం మండలం రుస్తుంబాధలో హస్తకళల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ ఈ పి సి హెచ్ అంతర్జాతీయ లేస్ ట్రెండ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆరు రోజులు పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం చివరి రోజున జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా శిక్షణ పొందిన సర్టిఫికెట్లను అందించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా హస్తకళల ఉత్పత్తులను తయారుచేసి మార్కెటింగ్ చేసే స్థాయికి మహిళలు ఎదగాలి అన్నారు చారిత్రాత్మక నేపద్యం కలిగిన నరసాపురం లేసు అల్లికలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి భౌగోళిక సూచికను అందించడం జరిగిందన్నారు. ఈ గుర్తింపు ద్వారా అంతర్జాతీయ మార్కెట్లో నరసాపురం లేసుకు ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుతో స్థానికంగా తయారైన వస్తువులను దేశంలోనే విక్రయించుట ద్వారా మన ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతుందన్నారు. హస్తకళ లేసు ఉత్పత్తులను డిజిటల్ విధానంలో విక్రయించడం ద్వారా మార్కెట్ ఆకర్షించాలని అన్నారు. వ ృత్తి నైపుణ్యం శిక్షణ ద్వారా లేసు అల్లికలులో మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఉత్పత్తులను మార్కెట్ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సహిస్తుందని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు వ్యాపార రంగాల్లో రాణించుటకు బ్యాంకర్లతో సంప్రదించి రుణ సదుపాయాలను కల్పించడం జరుగుతుందని చెప్పారు. నరసాపురం లేసు అల్లికలకు ఉన్న ప్రాముఖ్యతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలు గుర్తించాయన్నారు. ఇందుకు అనుగుణంగా ఈ రంగంలో ఉన్న 60వేల మంది మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వంతో పాటు అందిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్ కన్వీనర్ కలవకొలను తులసిరావు, తాహసిల్దార్ టి.రాజరాజేశ్వరి, ఈ పి సిహె ఓచ్ సబ్ కమిటీ మెంబర్ కలవకొలను రామచంద్రుడు, కలవకొలను రాజీవ్ చంద్ర, అడ్డగళ్ల బాబు, ఎస్.రాజేష్, ఎంపానల్డ్ డిజైనర్ డి సి హెచ్, ఐ ఎల్ టి సి అసిస్టెంట్ మేనేజర్ చినిమిల్లి దివాకర్, ట్రైనర్స్, లేస్ అల్లికల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి జిల్లాకు పేరు తేవాలి.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 5, పల్లె వెలుగు యువత క్రీడలలో రాణించి జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జనవరి 27 నుంచి 30వ వరకు రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ లో నిర్వహించిన ఎస్.బి.కె.ఎఫ్ 11వ జాతీయ ఆటల పోటీలలో షటిల్ బ్యాడ్మింటన్ విభాగంలో పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం గూట్లపాడు గ్రామానికి చెందిన రామాయణం దుర్గారావు గోల్డ్, కాంస్య మెడల్స్ ను సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని రామాయణం దుర్గారావు కలిసి షటిల్ బ్యాడ్మింటన్ లో డబుల్స్ విభాగంలో స్వర?ం, సింగిల్స్ లో కాంస్య పతకాలు గెలుపొందిన వివరాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రామాయణం దుర్గారావును అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని పతకాలను గెలిచి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. దుర్గారావును సూర్తిగా తీసుకుని జిల్లాలోని యువత క్రీడలలో రాణించి దేశంలోనే జిల్లాను ముందంజలో ఉంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంలో దుర్గారావు తల్లిదండ్రులు రామాయణం పల్లారావు, సాయి లక్ష్మి ఉన్నారు.

## కేంద్ర బడ్జెట్ రైతు -పేదల వ్యతిరేక బడ్జెట్- కార్పొరేటర్లకు అనుకూల బడ్జెట్.



బేతంచెర్ల ఫిబ్రవరి 5 పల్లె వెలుగు . కేంద్ర బడ్జెట్ రైతు వ్యతిరేక బడ్జెట్ గా ఉందని, నంద్యాల జిల్లా ఎపి. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు బేతంచెర్ల మండల కార్యదర్శి పి. రామమోహన్ మండల గౌరవ అధ్యక్షులు ఎన్ కిష్టన్న ఆధ్వర్యంలో బేతంచెర్ల మండలం లోని ఆర్ఎస్.రంగాపురం మరియు అంబాపురం గ్రామాలలోని రైతులతో కలిసి, కేంద్ర బడ్జెట్ కాపీలనుబుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-2025 కు సంబంధించిన బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి నిధుల కేటాయింపులో, కేంద్రం పూర్తిగా అన్యాయం చేసిందన్నారు.ఈ కేంద్ర బడ్జెట్ కార్పొరేటర్ల కోసమే తప్పా, రైతాంగానికి,పేద ప్రజానికానికి ఉపయోగ కరమైనదిగా లేదన్నారు. కనుక కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న, మన రాష్ట్ర కూటమి ప్రభుత్వం,కేంద్రం పై ఒత్తిడి చేసి, రాష్ట్రానికి నిధులు తీసుకు వచ్చి, రైతులకు,వ్యవసాయ రంగానికి, తగిన ప్రోత్సాహం అందించాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేద ప్రజలపై భారాలు వేయకుండా నిత్యావసర ధరలు తగ్గించి,పేద ప్రజలను ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు వెంకట సుబ్బయ్య బంకు క ృషా?రెడ్డి,నారాయణ రెడ్డి, మౌలాలి, ఖాజాహుసేన్, ఇ. మద్దయ్య,ఎ. గోపాల్, పి. తిరుమలేష్,బి. ప్రసాద్, లింగ మూర్తి, సి నమ్మన్న, కుమార్, శివక ృష?, బాలదాసు, ఎల్ల కేశవులు, రంగాపురం, అంబాపురం గ్రామ రైతులు పాల్గొన్నారు..



# రచ్చుమర్రిలో భారీ దొంగతనం

**-47తులాల470 గ్రాముల బంగారు ఆభరణాలు చోరి**

**-1కేజి వెండి వస్తువులు చోరి**

**-రు 250000 నగదు చోరి**

**-మొత్తం విలువ రు 3640000**

**-మాధవరం పోలీసు స్టేషన్లో బాధితుడి ఫిర్యాదు.**

మంత్రాలయం పల్లె వెలుగు ఫిబ్రవరి 05. మంత్రాలయం మండలపరిధిలోని మాధవరం పోలీసు స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో 18...19 తేదీల్లో అర్ధరాత్రి సుమారు 1.30 గంటల ప్రాంతంలో స్థానిక మురారి శేషాద్రిశెట్టి (పాండురంగయ్య శెట్టి కుమారుడు)(వయస్సు50) ఆయన ఇంట్లో 18 లేదా 19 తేదీల్లో సుమారు అర్ధరాత్రి దాటిన తర్వాత 1.30 గంటలకు పాండురంగయ్య శెట్టి కుమారుడు మురారి శేషాద్రి శెట్టి ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటితాళాలు పగులగొట్టి, ఇంట్లోకి చేరుకొని ఇంటి లాకరులో ఉన్న బంగారం, వెండి ఆభరణాలు దొంగిలించుకు వెళ్ళారని సమాచారం. మురారి పాండు రంగయ్యశెట్టి కుమారుడు మురారి శేషాద్రి శెట్టి అను వ్యక్తి ఇంట్లో 18,19 తేదీల్లో సుమారు అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు కొందరు ఇంటి తలుపుల తాళాలు పగులగొట్టి ఇంట్లోకి చేరుకొని ఇంటి లాకరులో ఉన్న బంగారం, వెండి ఆభరణాలను దొంగిలించుకు వెళ్ళారని శేషాద్రిశెట్టి వారం రోజులు మహారాష్ట్రలో తీర్థయాత్ర ముగించుకొని 25.01.2025 తేదీన తిరిగి వచ్చి తన ఇంట్లో దొంగతనం జరిగిందని మాధవరం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయటం జరిగింది. ఈమేరకు మాధవరం పోలీసులు క్రైం నెంబరు 05-2025 %ఖ%//సెక్షన్, 331(4), 305(%ఋ%), బియన్ఎస్ కింద కేసు నమోదు చేయటం జరిగింది. ఈ కేసు విచారణలో భాగంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ (ఐపీఎస్) వారి ఉత్తర్యుల మేరకు ఎస్డీపీఓ ఆధ్వర్యంలో మంత్రాలయం సీఐ రామాంజులు, మాధవరం ఎస్సై విజయ్ కుమార్ ఇద్దరు, క్లూస్ టీం ఏర్పాటు చేసి నేరస్తుల పరిశీలనను బట్టి లోకల్ వ్యక్తులే ఈ నేరం చేసి ఉండవచ్చుని భావించి రచ్చుమర్రి గ్రామంలో ఉన్న అనుమానితులను విచారించి వారి వేలి ముద్రలు సేకరించారు. ఆ తర్వాత రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు 05.02.2025 తేదీన ఉదయం 11.30 గంటలకు %జష్ట్రబతీఎష్ట్ర% గ్రామం ఊరి బయట ఉన్న రాయచూర్ రోడ్డులో తుంగభద్ర నదిపై ఉన్న ఐరన్ బ్రిడ్జి వద్ద రచ్చుమర్రికి చెందిన నాగేంద్ర(19), తండ్రి పేరు దొండు చిన్న హనుమంతు, అలియాస్ పొట్టన్న, అను వ్యక్తిని పంచాయతిదారుల సమక్షంలో అరెస్టు చేసి అతని వద్ద నుండి సుమారు 47 తులాల 470 గ్రాములు బంగారు ఆభరణాలు, ఒక కేజీ వెండి వస్తువులను, రు 250000లను, దొంగతనం చేయటానికి ఉపయోగించిన స్క్రూ డ్రైవరును, ఒక ఇనుప కడ్డిని కేసు తదుపరి నిమిత్తం స్వాధీనం చేసుకొని ముద్దాయిని రిమాండుకు పంపినట్లు సీఐ తెలిపారు. బంగారు ఆభరణాల విలువ రు 3290000, వెండివస్తువుల విలువ రు 100000, దొంగిలించిన నగదు రు 250000, వాటి మొత్తం విలువ రు 3640000లు, ఈ కేసును చేధించిన పోలీసులను ఎమ్మిగనూరు డిఎస్పీ అభినందించారు.

## డేటా సిటీ ఏర్పాటు వల్ల వైజాగ్ ఐటి ముఖచిత్రం మారుతుంది : ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్



న్యూఢిల్లీ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 5 పల్లె వెలుగు గూగుల్ క్లౌడ్ ఎండీ బిక్రమ్ సింగ్, కంట్రీ డైరెక్టర్ (పబ్లిక్ సెక్టార్ అండ్ ఎడ్ టెక్) ఆశిష్, వారి బృందాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ డిల్లీలో కలిశారు.. ఈ సందరరేగా విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ ఏర్పాటు చేయబోయే డేటా సిటీకి సంబంధించి చర్చించారు. ప్రభుత్వం తరపున ఇవ్వాల్సిన అనుమతులు, భూ కేటాయింపులు, పాలసీని త్వరితగతిన ఇస్తామని, ఇందుకోసం ఏపీ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు చురుగ్గా పని చేస్తోందని చెప్పారు. డేటా సిటీ ఏర్పాటును కంపెనీ తరపున వేగవంతం చేయాలని, దీనివల్ల విశాఖ ఐటి ముఖచిత్రం మారుతుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయి అప్లికేషన్ లను రూపొందించడానికి, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ ఏర్పాటుకు గూగుల్ డేటా సిటీ గేమ్ ఛేంజర్ కానుందన్నారు. డేటా సిటీ పనుల వేగవంతానికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామన్నారు గూగుల్ క్లౌడ్ ఎండి..

## కులాంతర వివహితుల రక్షణ కై బలమైన చట్టం తేవాలి.

**రిజర్వేషన్ పరిరక్షణ సమితి**

**రాష్ట్ర యువత అధ్యక్షుడు జివి ఉజ్వల్**



బనగానపల్లె ఫిబ్రవరి 5 పల్లె వెలుగు కులాంతర వివాహల రక్షణకై ప్రభుత్వం బలమైన చట్టం తీసుక రావాల్సిన అవసరం ఉందని రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు ఉజ్వల్ పేర్కొన్నారు.కోలిమిగుండ్ల లోని తన కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ ఇటీవల తెలుగు రాష్ట్రం లో జరిగిన కుల అహంకార హత్య ని కండిస్తూ స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న ఇప్పటికి కుల ఆహంకారం పోకపోవడం చాలా బాధాకరం ద్రరాగ్యం కూడా మొన్న జరిగిన సూర్యాపేట లోని కుల అహంకారపు హత్య మొదటిది కాదు అలా అని చివరిది కూడా కాదు, ఇలా బయటి రాన్నివకుండా చేసిన హత్యలు ఎన్నో ఉండొచ్చు ఈకాలం లో కుల వివక్ష లేదు అని వారికి ఎటు వంటి హత్యలు బలమైన సాక్షం అన్ని కులాలల్లో కులాంతర వివాహాలు జరుగుతున్నాయి కానీ ఎక్కువ శాంతం హత్యకు గురిఅవుతున్నది ప్రాణాలు పోగొట్టు కుంటున్నది కేవలం దళితులే కులాలు పూర్తి స్థాయిలో నశించాలంటే దీనికి కేవలం ఒకే ఒక్క మార్గం కులాంతర వివాహాలు మాత్రమే వివాహితులని మనం రక్షణ కలిపిస్తే రాబోయే కాలాలు కులరహిత సమాజం మనం చూడొచ్చు ఇటువంటి కుల అహకరంతో హత్యలు జరగకుండా ప్రభుత్వం కఠినమైన శిక్షలను రూపొందించి, కుల నిర్మూలనా కోసం ప్రతి పౌరుడు పాటు పడే విధంగా చట్టాన్ని అమలు చేసి, ప్రజలలో అవగాహన కంటే... వాళ్ళలో మార్పు తీసుకొనే వచ్చే విధంగా తనకు తను అందరూ సమానం అనే భావనను కలిగించే విధంగా ఉండాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

## నెంబర్ ప్లేట్లేని వాహనాలు తిప్పితే సీజ్ చేస్తాం. - ఎస్ఐ కేశవ



కొత్తపల్లి:పల్లె వెలుగు నెంబర్ ప్లేట్లేని వాహనాలు రోడ్లపై తిప్పితే అటువంటి వాహనాలను సీజ్చేస్తామని ఎస్ఐ ఎం.కేశవ హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని దుద్యాల గ్రామం సమీపంలోని హెచ్పీ పెట్రోల్ బంకు దగ్గర వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి వాహనదారులైనా నెంబర్ ప్లేట్లేకుండా తిప్పరాదన్నారు. ఆటువంటి వాహనాలను వెంటనే సీజ్చేస్తామని హెచ్చరించారు. ఆటో కలిగినవారు ఇన్సూరెన్స్ , ఫిట్నెస్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండా కలిగి ఉండాలన్నారు. ద్విచక్రవాహ దారులు కూడా ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మేట్ తప్పనిసరిగా ధరించి వాహనం నడపాలన్నారు. అదేవిధంగా ప్రతి వాహనదారుడు వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. ఈ తనిఖీలో హెల్మెట్ ధరించని, ట్రాఫిక్ రూల్స్ పాటించని 9 మంది వాహనదారులకు రూ.1215 జరిమాన విధించామన్నారు

## సి ఐ ఐ బృందంతో సమీక్ష సమావేశం పాల్గొన్న జిల్లా కలెక్టర్ కే వెటట్రీ సెల్వి



ఏలూరు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి, 5 పల్లె వెలుగు ఏలూరు జిల్లాలో ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా తీసుకోవలసిన చర్యలపై సమాచారాన్ని అందించాలని సీఐఐ బృందాన్ని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కోరారు. జిల్లాలో వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాల కారణాలు, నష్టాల తీవ్రత తగ్గించేందుకు తీసుకోవలసిన చర్యలు, తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు బుధవారం జిల్లాకు విచ్చేసిన సీఐఐ (కానొడేరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) బృంద సభ్యులు ముందుగా స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ వెట్రిసెల్వి ని కలిసి చర్చించారు. జిల్లాలో వాతావరణంలో కలిగే మార్పులు, వాతావరణ కాలుష్యం, పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయం మరియు నీటి నిర్వహణ, ప్రకృతి వైపరీత్యాలు సంభవించే ప్రదేశాలు, కలిగే నష్టాలు, తదితర అంశాలపై కలెక్టర్ బృంద సభ్యులతో చర్చించారు. తదితర విషయాలపై చర్చించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఉప్పుటేరు ముఖ్యద్వారం వద్ద వరదనీరు విడుదల సామర్థ్యం తగ్గడంతో కొల్లేరు ప్రాంతం ముంపునకు గురవుతుందని, అదేవిధంగా కుక్కునూరు, వేలేరుపాడు ప్రాంతాలలో గోదావరి వరద కారణంగా పలు ప్రాంతాలు ముంపునకు గురై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పంటలు బాగా దెబ్బతింటున్నాయని, ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొని, నష్ట తీవ్రతను తగ్గించే విధం గా సూచనలు చేయాలనీ బృంద సభ్యులను కోరారు. న్యూఢిల్లీ సీఐఐ సెబిర్ కన్సల్టెంట్ డా. ఎస్. స్వాతి, డిప్యూటీ డైరెక్టర్ జెస్సే ఏ . ఇనపర్తి, జిసిఆర్ఎస్ కన్సల్టెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**రుణ సహాయ సంక్షేమ పథకాల అమలు పై సమీక్ష సమావేశం**

**జిల్లాలో వివిధ కార్పొరేషన్ల ద్వారా మొత్తం 4998 యూనిట్లకు గాను రూ 80.15 కోట్ల లక్ష్యంతో స్వయం ఉపాధి అవకాశాలు**




కడప చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 5 పల్లె వెలుగు వివిధ కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పిజిఆర్ఎస్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా వెనుకబడిన వర్గాల వారికి అందిస్తున్న స్వయం ఉపాధి రుణ సహాయ సంక్షేమ పథకాల అమలు పై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆయా కార్పొరేషన్ల జిల్లా అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో బీసీ కార్పొరేషన్,బీసీ జనరిక్ మెడికల్ షాపులు,ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈ డబ్ల్యూ ఎస్ )కార్పొరేషన్, ఈ డబ్ల్యూ ఎస్ జనరేకల్ జనరిక్ మెడికల్ షాపులు, కాపు చంద్రన్న స్వయం ఉపాధి, ఎస్సీ కార్పొరేషన్, మైనారిటీ కార్పొరేషన్, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా లబ్ధి పొందేందుకు అర్హులైన వారిని గుర్తించాలని ఎంపీడీవోలు కమిషనర్లకు సూచించారు. ఏపీ ఓబి ఎంఎంఎస్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితా ప్రకటిస్తామన్నారు. గ్రామాల్లో మండలాల్లో తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు పథకాలకు అర్హులని అన్నారు. ఆయా శాఖల కార్పొరేషన్లకు సంబంధించి అర్హత వయస్సును నిర్ధారిస్తారన్నారు. రుణ సహాయాన్ని పొందడానికి బ్యాంకుల నిర్ధారించిన నిబంధనలను పాటించాలన్నారు. ఇందులో మహిళలకు 33% ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గతంలో లబ్ధి పొందిన వారికి ఇందులో స్థానం ఉండదని మొదటిసారి దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులకు 30 నుంచి 50% వరకు వివిధ సెక్టార్లలో సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. జిల్లాలో బీసీ కార్పొరేషన్ ద్వారా 1550 యూనిట్లు, బీసీ జనరిక్ మెడికల్ షాపులు 32 యూనిట్లు, కార్పొరేషన్ ద్వారా 240 యూనిట్లు, ఈడబ్ల్యూఎస్ జనరిక్ మెడికల్ షాపులు 41 యూనిట్లు, కాపు చంద్రన్న స్వయం ఉపాధి ద్వారా 379 యూనిట్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 1026 యూనిట్లు, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 1723 యూనిట్లు, క్రిస్టియానిటీ మైనారిటీ ద్వారా 7 యూనిట్లు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఎనిమిది కార్పొరేషన్ల ద్వారా మొత్తం 4998 యూనిట్లకు గాను రూ 80.15 కోట్ల లక్ష్యంతో స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుండగా.. ఇందులో 1651 యూనిట్లు గాను రూ 20.29 కోట్లు లక్ష్యంతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే రుణ సహాయాన్ని అందించడానికి 8 కార్పొరేషన్లకు గాను బ్యాంకులకు లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు.లబ్ధిదారుల విషయంలో సెలక్షన్ కమిటీ తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. లబ్ధిదారుల ఎన్నిక పారదర్శకంగా జరగాలని, అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. అలాగే సబ్సిడీ సకాలంలో లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ నిధులను స్వాహా చేసిన అధికారులపై కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఎంపీడీవోలు మండలాలలో ఉన్న పుష్కలమైన వనరులను వినియోగించుకొని మండల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అన్ని మండలాల ఎంపీడీవోలకు మండలాల అభివృద్ధి వ్యూహంపై అవలంబించాల్సిన వ్యూహాలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. స్వరా?ంధ్ర విజన్ భాగంగా రాబోవు ఐదు సంవత్సరాలకు ఆయా మండలాల అభివృద్ధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రాబోవు ఐదు సంవత్సరాలకు మండల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. వాటిని పవిత్ర గ్రంథంగా భావించి నూతన ఉత్సాహంతో పని చేయాలన్నారు. ఆయా గ్రామాలు మండలాల్లో పారిశుద్ధ్యం, త్రాగునీరు హెల్త్,ఎడ్యుకేషన్,న్యూట్రిషన్, వ్యవసాయం, మౌలిక వసతుల వంటి వాటిపై ఎక్కువ దృష్టి సారించి మండల ముఖచిత్రాన్ని మార్చాలన్నారు. మండలాల్లో స్వయం ఉపాధితో పాటు చిన్న మధ్య తరహా పారిశ్రామిక వేత్తలుగా మార్చడానికి దృష్టి సారించాలన్నారు. అలాగే అన్ని మండలాల ఎంపీడీవోలు కమిషనర్లు ఆయా గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం చూపాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారక వేదికలో ఇచ్చిన అర్జీ దారుని ఇంటికి వెళ్లి, అర్జీదారులతో సెలీ^దిగి సమస్యను నిశితంగా పరిశీలించి పరిష్కార మార్గం అందించాలన్నారు. ప్రణాళిక ఆధారంగా మండలాలలో వచ్చే ఏప్రిల్ నుండి ఎంచుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి సుస్థిరమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. గ్రామాల వారీగా మౌలిక వస్తువుల మాస్టర్ ప్లాన్ ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రాధాన్య క్రమంలో నిధులు వెచ్చించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయ పరిధిలో ఇంకా మిగిలి ఉన్న సిటిజెన్సును త్వరితగతిన మ్యాపింగ్ చేయాలన్నారు. అలాగే ఉపాధి హామీ పనుల్లో భాగంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఫామ్ పాండ్స్ ప్రతి రైతు పొలంకు ఇచ్చేందుకు దృష్టి సారించాలన్నారు. జిల్లాలో స్వయం సహాయక బృందాలకు 10 నుంచి 20 లక్షల వరకు రుణ సహాయం అందించేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని అందుకు అనుగుణంగా జిల్లాలో ఉపాధి అవకాశాలు పెంచుకొని చిన్న మధ్యతరహా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని ఈ సందరరేగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో డ్వామా పిడి ఆదిశేషా రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈడి డా.హెచ్ వెంకట సుబ్బయ్య,డి.ఆర్.డి.ఎ పిడి ఆనంద్ నాయక్, మెప్మా పీడీ కిరణ్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ జయసింహ,కడప కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి,డి ఎల్ డి ఓ సుబ్రమణ్యం, ఎల్డిఎం జనార్ధనం, జడ్పీ సీఈఓ ఓబులమ్మ, తదితర అధికారులు హాజరయ్యారు.



## ఏపీ నూతన డిజిపిని కలిసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోగిశెట్టి నరసింహారావు



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 5 పల్లె వెలుగు టిడిపి రాష్ట్ర కార్యదర్శి హైకోర్టు సీనియర్ న్యాయవాది గోగిశెట్టి నరసింహారావు రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన హరీష్ కుమార్ గుప్తాను బుధవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన సందరరేగా ఆయనకు గోగిశెట్టి నరసింహారావు శుభాకాంక్షలు తెలిపారు హైకోర్టు సీనియర్ న్యాయవాది గోగిశెట్టి నరసింహారావు డిజిపి హరీష్ కుమార్ గుప్తా తో గత పరిచయం సందరరేగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు తదితర పలు అంశాలపై గురించి వారిరువురు కలిసి మాట్లాడుకున్నట్లు తెలిపారు.

## గుండె పోటు సమస్యలను తగ్గించే మయో కార్డియల్ ఇంజక్షన్ స్టేమి గుండెకు భరోసా

**డా. సుజాత**



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 5, పల్లె వెలుగు గుండె కండరములకు రక్త సరఫరా తగ్గడం వలన కలిగే సమస్యలను ఎలాక్సిమ్ ఇంజక్షన్ ద్వారా నివారించవచ్చు అని మెడికల్ సూపరిండెంట్ డా. సుజాత, తెలిపారు. బుధవారం ఆళ్లగడ్డ ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రపంచం క్యాన్సర్ దినోత్సవం సందరరేగా స్టేమి యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ 20వ శాతబ్దం లో సర్వసాధారణంగా వుండే సమస్య చావులకు కారణమయ్యే సమస్యల్లో మొదటిదిగా బావించవచ్చు అన్నారు. ఈ సమస్యలను అరికట్టెందుకు రాష్ట్ర ప్రభుత్వం మొదలు పెట్టిన కార్యక్రమం పేరే స్టేమి యాప్ అన్నారు. ఈ స్టేమి యాప్ పై సి హెచ్ సి, పి హెచ్ సి, ఏరియా హాస్పెటల్ లలోని డాక్టర్లకు ఫోన్ ద్వారా సూచనలు అందించారు. అలాగే అవసరమైన చోట ఎలాక్సిమ్ 45 వేల విలువగల ఇంజక్షన్ ఉచితం గా అందజేస్తున్నామన్నారు. ఈపాటికే ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో స్టేమి నోడల్ అధికారి డా. షబరి నేత్రత్వంలో సుమారు 15 మందికి ఇంజక్షన్ వేసి వారి సమస్యలను తగ్గించి వారి ప్రాణాలను కాపాడామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సచివాలయాల సిబ్బందికి కేటాయించిన విధులను సంబంధిత అధికారులు పర్యవేక్షించాలి..

**జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**



ఏలూరు చీఫ్ బ్యూరో,ఫిబ్రవరి,5 పల్లె వెలుగు గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి కేటాయించిన విధులను సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి వీడియో కానారేన్స్ ద్వారా యంపిడివోలు, డిపివో, ఈవోపిఆర్డిలు, ఐసిడిఎస్ సిడిపివోలు, సంబంధిత అధికారులతో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన అంశాలపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సమీక్షలో సచివాలయాల సిబ్బంది గ్రామాల్లో ఉన్న వాటర్ ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్, ఆధార్ కిట్స్ పనితీరు, చంటిపిల్లల ఆధార్ నమోదు ప్రక్రియ, ప్రభుత్వ ఆస్తుల స్వాధీన నివేదిక, తప్పిపోయిన పౌరులను సర్వేద్వారా గుర్తించడం, స్కూలు మరుగుదొడ్ల తనిఖీలు, ఎంఎస్ఎంఇ సర్వే, జిఎస్ డబ్ల్యూఎస్ హాజరు, 18 సంవత్సరాలు వయస్సుగల ఎన్విరాల్ మెంట్, ఎంఎస్ఎంఇ విద్యుత్ శాఖకు సంబంధించిన నివేదికలు తదితర అంశాలపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గ్రామ/వార్డ్ సచివాలయాలు ద్వారా చేపట్టే పనులను సంబంధిత శాఖ్గల అధికారులు సమన్వయం చేసుకొని వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించిన నివేదికలను టెలికానారేన్స్ నిర్వహించి ఏరోజుకారోజు రిపోర్టును, తనిఖీలు చేసిన ఫొటోలు క్యాప్షన్ తో సహా నివేదికను అందజేయాలని జిల్లా పరిషత్ సీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. . జిల్లాలో కొన్ని మండలాల్లో సచివాలయాలకు కేటాయించిన విధులలో వెనుకబడివున్నాయని దీనికి సంబంధించిన యంపిడివోలు పర్యవేక్షణ చేసి టార్గెట్ ను పూర్తిచేయ్యాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు పాల్గొన్నారు.

# వేతనదారులకు ఉపాధి పనులు కల్పించండి








### -ఎంఎస్ఎంఈ యూనిట్ల సర్వేను పూర్తి చేయండి
### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 05 పల్లె వెలుగు** :జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద వేతనదారులకు పనులు కల్పించి నిర్దేశించిన లక్ష్యాన్ని మార్చి 31వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఏపిడి, ఏపీఓలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ లక్ష్యాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా ఇంచార్జి పిడి భాస్కర నాయుడు, జిల్లా పరిశ్రమల మేనేజర్ జవహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ కింద వేతనదారులకు పనులు కల్పించి నిర్దేశించిన లక్ష్యంలో పెండింగ్ ఉన్న 17 లక్షల పని దినాలను మార్చి 31వ తేదీలోగా పూర్తి చేయాలని ఎంపిడిఓ, ఏపిడి, ఏపీఓలను ఆదేశించారు. బేతంచెర్ల, కొత్తపల్లి, ఆళ్లగడ్డ, సిరివెళ్ల, బండి ఆత్మకూరు తదితర మండలాల్లో ఉపాధి వేతన దారులకు పనులు కల్పించడంలో వెనుకబడి ఉన్నారని పనితీరు మెరుగుపరుచుకుని ఆశించిన రీతిలో ప్రగతి కనపరచాలని కలెక్టర్ ఆదేశించారు. లేబర్ బడ్జెట్ కింద వేతన దారులకు వంద రోజులు పని దినాలు కల్పించడంలో పూర్తిగా వెనుకబడి ఉన్నారన్నారు. పనులు కల్పించే అవకాశాలు ఉన్న ప్రతి ప్రదేశంలో కూడా పనులు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పశుగ్రాస విత్తనాల సాగుకు కూడా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బ్యాంకు ఖాతాదారులకు ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇంకా హౌస్ హోల్డ్ మ్యాపింగ్ కింద 59 వేల మంది రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్లో ఉన్న 30వేల ఎమ్ఎస్ఎంఈ యూనిట్ల సర్వే ప్రక్రియ ను కూడా వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.




# ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండండి







### -సానుకూల దృక్పథంతో వ్యవహరించండి
### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 05 . పల్లె వెలుగు** ):బాధ్యతలు స్వీకరించిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలతో అనుకూల ద ృక్పథం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో లైఫ్ కోచ్ మోటివేషన్ స్పీకర్ డాక్టర్ ఎన్.రాంబాబు నిర్వహించిన స్ట్రేస్ మేనేజ్మెంట్, పాజిటివ్ థింకింగ్ పై జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ఏర్పాటుచేసిన ఓరియంటేషన్ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డిఆర్ఓ రామునాయక్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజలు ఎంతో నమ్మకంగా ఉంటారని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలతో అనుకూల ద ృక్పథం కలిగి సత్సంబంధాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతోపాటు, ప్రజాప్రతినిధులు, క్రింది స్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకొని ప్రభుత్వం జారీ చేస్తున్న సర్వీసులను మెరుగైన రీతిలో ప్రజలకు అందించేందుకు క ృషి చేయాలన్నారు. ప్రభుత్వ పరంగా ఏదేని అంశం తనకు సంబంధించినది కాదని త్రోసిపుచ్చకుండా ప్రజలకు ఏ రీతిలో సర్వీసులు అందించగలమో ఆలోచించి మానవతా ద ృక్పథంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సహ ఉద్యోగులు, క్రింది స్థాయి సిబ్బంది ఉన్నతాధికారులతో సత్సంబంధాలు కలిగి షట్ చక్ర బంధంతో పనులు చేస్తే విజయాలు సాధ్యమవుతాయని కలెక్టర్ తమ అభిప్రాయాన్ని వెల్లబుచ్చారు.గంభీరత్వానికి పోయి ప్రతికూల ద ృక్పథాలతో పనిచేస్తే ఆత్మసంత ృప్తికి ఆటంకం ఏర్పడుతుందని కలెక్టర్ తెలిపారు. తాము నిర్వహిస్తున్న విధులపై పట్టు సాధిస్తేనే ఉన్నత స్థితికి వెళ్లగలమని కలెక్టర్ సూచించారు. మనం చేసే ఉన్నతమైన ఆలోచననే ఫలితాలను తీసుకొస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం లైఫ్ కోచ్ అండ్ మోటివేషన్ స్పీకర్ డాక్టర్ ఎన్. రాంబాబు మానసిక ఒత్తిడి, శారీరిక ఒత్తిడి తగ్గించుకునే అంశాలపై క్షుణ?ంగా వివరించారు. క్షమించే గుణం, క ృతజ్ఞతా భావం, ఆహారపు అలవాట్లు, ఆధ్యాత్మిక భావనలు కలిగి ఉంటే ఒత్తిడికి గురి కావాల్సిన ఆవశ్యకత ఏర్పడదన్నారు.







## కలెక్టర్ , ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 05 .పల్లె వెలుగు** ):నంద్యాల జిల్లా నూతనంగా ఎంపికైన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన మీటింగ్ నందు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ని , జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ని , జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్ ని , డిఆర్ఓ రాము నాయక్ ని, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి క ృతజ్ఞతలు తెలియజేసిన కమిటీ సభ్యులు ముద్దం నాగ నవీన్ ,బాల నాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్ బాబు, రమేష్ నాయక్, వెంకటేష్ నాయక్ , మురళి .. మాకు ఈ అవకాశం కల్పించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ఎస్సీ ఎస్టీ ల పై జరుగుతున్న అన్యాయాలపై అరాచకాలపై అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వారికి వస్తున్నటువంటి ప్రభుత్వ పథకాలను తెలియజేసి వారికి వచ్చే విధంగా చేస్తామని తెలియజేశారు.




## శ్రీ మద్దిలేటినరసింహ స్వామి రూమ్ బుకింగ్ ల కొరకు వాట్సాప్ చేయండి.
### -ఉప కమిషనం ఈవో ఎం. రామాంజనేయులు.



**బేతంచెర్ల ఫిబ్రవరి 5 పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామ పొలిమేరలలో వెలసి ఉన్న శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో గల రూములను బుకింగ్ చేసుకొనుటకు భక్తులు వాట్సాప్ చేయాలని ఉప కమిషనర్ మరియు శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం.రామాంజనేయులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉప కమిషనర్,ఆలయ ఈవో ఎం రామాంజనేయులు మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం రూమ్ బుకింగ్ కొరకు 83 33 90 78 51 అనే వాట్సప్ నెంబర్ ను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఆలయంలో రూమ్ కావాల్సిన భక్తులు వాట్సాప్ లో పూర్తి పేరు, మొబైల్ నెంబర్, జిల్లా,మండలం, గ్రామం పేరు,పూర్తి సమాచారంతో మేము తెలిపిన మొబైల్ నెంబర్ కు వాట్సప్ చేయాలని ఆయన తెలిపారు. భక్తాదుల సౌలభ్యం కొరకు ఈ వాట్సాప్ నెంబర్ ను ఉపయోగిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

## ఆళ్లగడ్డలో పరిశ్రమలు ఏర్పాటు చేయండి
## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ
## సీఎంని కలిసిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 5 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బుధవారం విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిశారు. ఆళ్లగడ్డ అభివ ృద్ధి సమస్యల గురించి చర్చించారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు నియోజకవర్గం లో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఆళ్లగడ్డల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు అలాగే ఆళ్లగడ్డలు జరిగే అభివ ృద్ధి గురించి సమస్యల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో చర్చించినట్లు తెలిపారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఫెస్టివల్ ఆఫీసర్ గా ఉప కమిషనర్ రామాంజనేయులు



**మహానంది ఫిబ్రవరి 5 పల్లె వెలుగు** మహానంది క్షేత్రంలో జరిగే మహానందీశ్వర స్వామివారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఫెస్టివల్ ఆఫీసర్ గా ఆర్.ఎస్ రంగాపురం మద్దిలేటి స్వామి ఆలయ ఈవో,డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులును నియమిస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఉప కమిషనర్ రామాంజనేయులు మాట్లాడుతూ త్వరలో మహానంది క్షేత్రాన్ని దర్శించి,నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు క ృషి చేస్తామన్నారు.

## మహాకుంభ మేళాలో పాల్గొని త్రివేణి సంగమంలో పుణ్య స్నానం చేస్తున్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 05 .పల్లె వెలుగు** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగా రాజ్ లో జరుగుతున్న మహా కుంభ మేళాలో బుధవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొని గంగా, యమున, సరస్వతి నదుల సంగమం త్రివేణి సంగమంలోని వి ఐ పి ఘాట్ లో పుణ్య స్నానం చేశారు. 144 ఏళ్ల కోసారి వచ్చే మహాకుంభ మేళాలో పాల్గొని త్రివేణి సంగమంలో పుణ్య స్నానం చేయడం అద ృష్టంగా భావిస్తున్నాను అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## గండి చిత్తారమ్మ జాతరకు ఆహ్వాన పత్రిక అందజేసిన శామీర్ పేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లి గడ్డం రమేష్

**.పల్లె వెలుగు మేడ్చల్ నియోజకవర్గం ఫిబ్రవరి 05:** షామీర్పేట మండలం పొన్నాల గ్రామంలో ఈనెల 9న జరిగే గండి చితారమ్మ పెద్దమ్మ జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ కి, మేడ్చల్ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రెడ్డి కి, శామీర్పేట మండల తహసీల్దార్ యాదగిరి రెడ్డి కి, ఎంపీడీవో మమతా బాయి కి, షామీర్పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ కి, తుంకుట మున్సిపాలిటీ అధ్యక్షులు జయపాల్ రెడ్డి కి, షామీర్పేట మండలం అధ్యక్షులు శంకర్ గౌడ్ కి, గౌడవెల్లి మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నాల గ్రామం మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ స్వామి రమేష్, గ్రామ మాజీ కోఆప్షన్ సభ్యులు క ృష? తదితరులు పాల్గొనడం జరిగింది.



# వెలాసిటీ జూనియర్ కళాశాల నందు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహణ





## -సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మారుతి శంకర్

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 05 . పల్లె వెలుగు**):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మారుతి శంకర్ నంద్యాల జిల్లా కేంద్రంలోని వెలాసిటీ జూనియర్ కళాశాల నందు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు సహకారంతో ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల గురించి మరి ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భరేగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సోషల్ మీడియా పట్ల, మహిళల భద్రత, గంజాయి ఇతర మాదకద్రవ్యాలు, సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించారు. బ్యాంక్ అక్కౌంట్ నెంబర్ ను మరియు ఒన్ టైమ్ పాస్వర్డ్ ను,మీ బ్యాంక్ పిన్ నెంబర్ ను , సిసివి నెంబర్ ను ఈ సున్నితమైన వివరాలను ఎవరితోనైనా పంచుకోవడం వలన మీ ఖాతా ఖాళీ చేసే అవకాశం ఉంటుంది .కావున నంద్యాల జిల్లా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తామని కాల్/మెసేజ్ చేస్తూ ఉంటారు. వీటికి ఎలాంటి క్లిక్ చేయకుండా జాగ్రత్త పడాలి.గుర్తు తెలియని వ్యక్తులతో మీ ఓటిపి పంచుకోవద్దు .బ్యాంక్ వినియోగదారులకు బ్యాంక్ అధికారులు ఎలాంటి సందరాల్లో మొబైల్ ద్వారా సంప్రదించి వివరాలు అడగరు అని ద ృష్టిలో ఉంచుకొని బ్యాంక్ నుంచి కాల్ చేస్తున్నాం అని వచ్చే ఎలాంటి కాల్స్ కి సమాధానం ఇవ్వకూడదు. బ్యాంకు రుణాల పేరుతో తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారాన్ని, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ లాంటివి అడిగినప్పుడు సమాధానం చెప్పకూడదు. తెలియని వ్యక్తుల నుండి మెసేజ్ లలో, మెయిల్స్ లలో వచ్చిన లింకులపై మరియు సామజిక మాధ్యమాలలో వచ్చే లింక్స్ ని క్లిక్ చేయకూడదని తెలియజేశారు.మీ జీవితంలో అపరిచితులతో పరిచయం పెంచుకొని మోసపోవద్దని,మీ తల్లిదండ్రులు మీపై ఉంచిన నమ్మకాన్ని కోల్పోయే విధంగా తప్పుడు నిర?యాలు తీసుకోవద్దని,మంచిగా చదివి మీరు గొప్ప స్థానంలో ఉండాలని కోరుకొంటున్ననని తెలియజేశారు.



# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో నరసింహ స్వాములకు బిక్ష ఏర్పాటు



**చాగలమర్రి. ఫిబ్రవరి 05 . పల్లె వెలుగు** :చాగలమర్రి మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానంలో బుధవారం కుమ్మరి రామతీర్థం ఆధ్వర్యములో కుమారుడు సుబ్రమణ్యం కుటుంబ సభ్యులు దాదాపు 110 మంది స్వాములకు పైగా బిక్ష ఏర్పాటు చేశారు. కుమ్మరి రామతీర్థం మాట్లాడుతూ శివ స్వాములకు , నరసింహ స్వాములకు మధ్యాహ్నం బిక్ష ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బొడ్డు వేణుగోపాల్ రెడ్డి , నంద్యాల జిల్లా బిసి సంఘం స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు , శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సేవా సంఘం అధ్యక్షుడు గుత్తి నరసింహులు , సభ్యులు రోహిత్ , రమణ , ఈశ్వర్ రెడ్డి , రాము , కుమ్మరి రామతీర్థం , కుమ్మరి సుబ్రమణ్యం కుమారులు వినోద్ , నరేంద్ర , ఓబులేసు , శివ స్వాములు , నరసింహ స్వాములు , తదితరులు పాల్గొన్నారు.



# కష్టమైన ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను ఆదిరోహించండి





## – డివైఎఫ్ఐ

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 05 . పల్లె వెలుగు** :పోటీ పరీక్షల్లో సరైన అవగాహన లేక అనేక మంది గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగులు అవకాశాలను కోల్పోతున్నారని, ప్రతి సబ్జెక్టు ఎంత కష్టమైన ఇష్టపడి ప్రణాళిక ప్రకారం చదవండి అని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, ప్రాముఖ పోటీ పరీక్షల నిపుణులు యం. టి. దాసు, ప్రతిభ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఉషారాణిలు పిలుపునిచ్చారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ప్రతిభా కోచింగ్ సెంటర్లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డిఎస్సీ అభ్యర్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ అతిథులను వేదిక పై ఆహ్వానించారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం. మధుశేకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భరేగా వారు మాట్లాడుతూ గత ఏడేళ్ల నుంచి నిరుద్యోగులు డీఎస్సీ కోసం నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. అభ్యర్థులకు ప్రతి నిమిషం చాలా కీలకమైందని ఎవరూ సమయాన్ని వ ృథా చేయకుండా చదువుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సమాజంలో తమ పాత్ర పోషించాలని కోరారు. దేశంలో ఎన్నడూ లేనివిధంగా నిరుద్యోగం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ కేవలం నిరుద్యోగ పోరాటాలే కాదు వారికి కోచింగ్ సెంటర్లు, అవగాహన సదస్సులు, ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ వంటి కార్యక్రమాలు కూడా నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. కరోనా, విజయవాడ వరదల సందర్భరేగా వందలాది డివైఎఫ్ఐ కార్యకర్తలు సేవ కార్యక్రమాలు ప్రత్యక్షంగా పాల్గొన్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 8 వ తేదీ నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

## -ఓపెన్ కేటగిరిలో స్త్రీ, పురుషుల కు ప్రత్యేక విభాగాలలో

## -రాష్టస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 05 . పల్లె వెలుగు** :ఆంధ్ర అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ శనివారం టెక్కె భరతమాత గుడి దగ్గర ఉన్న నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో, జిల్లా స్థాయి ఓపెన్ కేటగిరిలో మహిళలకు, పురుషులకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు కెవిఆర్ ఆసుపత్రి ప్రముఖ ఎముకలు,కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.రాజశేఖర్ రెడ్డి సౌజన్యంతో నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ రవిక ృష? అన్నారు.ఈనెల ఏడవ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలి. ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.

# సిఎస్ ను మర్యాద పూర్వకంగా కలిసిన డిజిపి హరీశ్ కుమార్ గుప్త



**అమరావతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 5 పల్లె వెలుగు** రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ హరీశ్ కుమార్ గుప్త బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి కె.విజయానంద్ ను మర్యాద పూర్వకంగా కలిశా రు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో గుప్త సిఎస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.

# రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ని కలిసిన బాపట్లఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజ

**అమరావతి, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 5 పల్లె వెలుగు** బాపట్ల డిపో పరిధిలో కొత్త రూట్లలో బస్సుల ఏర్పాటుకు క ృషి చేయాలని రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు సచివాలయంలో మంత్రి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. 2022లో కొత్తగా ఏర్పాటైన బాపట్ల జిల్లాకు బాపట్ల జిల్లా కేంద్రంగా మారిందని, అయితే ప్రజల నుంచి డిమాండ్ పెరిగినప్పటికీ జిల్లా హెడ్ క్వార్టర్స్ అంటే బాపట్ల నుంచి స్టేట్ హెడ్ క్వార్టర్స్, ఇతర ముఖ్య ప్రాంతాలకు బస్సుల ఫ్రీక్వెన్సీ, సర్వీసుల ఫ్రీక్వెన్సీని ఇంతవరకు పెంచలేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టితో ప్రజలకు మెరుగైన రవాణా సేవలు కల్పించాలని మంత్రి గారిని ఎమ్మెల్యే కోరారు. రవాణా శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# చిన్నారులను అక్కున చేర్చుకున్న :జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి





**ఏలూరు చీఫ్ బ్యూరో,ఫిబ్రవరి,5: పల్లె వెలుగు**

చిన్నారులపై మారుటి తండ్రి జరిపిన పాశవిక దాడి చూసి కలెక్టర్ కె వెట్రిసెల్వి చలించిపోయారు. వారికి విద్య, వైద్యం, అందించేందుకు. ముందుకు వచ్చారు. ఏలూరుకు తీసుకువచ్చిన పిల్లలను అక్కున చేర్చుకుని వారిలో మనోధైర్యం నింపే విధంగా మాట్లాడారు. గత ఆదివారం జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన అన్నా చెల్లెళ్లను మారుటి తండ్రి చిత్రహింసలు గురి చేశాడు. తీవ్ర గాయాలతో ఉన్న వారిని జంగారెడ్డిగూడెం ఆసుపత్రిలో చికిత్స చేశారు.. ఈ దుస్సంఘటనలో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వారికి మంచి ట్రీట్మెంట్ అందించేటట్టు చేశారు. పూర్తిగా స్వస్తులైన వారిని బుధవారం డిశ్చార్జి చేశారు. విషయం తెలిసి కలెక్టర్ కె.వెట్రిసెల్వి వెంటనే మహిళాభివ ృద్ధి సంక్షేమ శాఖ అధికారి శారద డిసిపిఓ సూర్యచక్రవేణిని జంగారెడ్డిగూడెం హాస్పిటల్ కి వెళ్లి పిల్లల్ని తీసుకువచ్చి సిడబ్ల్యుసి వారి ముందు హాజరు పరిచాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారతాధికారి పి శారద ,జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సిహెచ్ సూర్య చక్రవేణి జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ కి వెళ్లి ప్రొసీజర్లన్నీ కంప్లీట్ చేసి మెడికల్ గాను, పోలీసువారి ద్వారాను అవసరమైన డాక్యుమెంట్స్ అన్నీ తీసుకుని ఏలూరులోని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ని కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆ పిల్లల్లో మనోధైర్యాన్ని నింపి వారితో చాలాసేపు సంభాషించి, జరిగిన విషయం అంతా వివరంగా తెలుసుకున్నారు. పిల్లలు బాగా చదువుకోవాలన్నారు. పెద్దయ్యాక ఏమవుతారని పిల్లలను కలెక్టర్ అడిగి తెలుసుకుని వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని, వారికి ఏది అవసరమైన అన్ని తానుగా చూస్తానని భరోసా ఇచ్చారు.అదేవిధంగా ఈ సంఘటన తెలిసి స్పందించిన హ ృదయాలను, ఫైనాన్షియల్ గా సహాయం చేస్తామని చాలామంది ముందుకు రావడం జరిగిందని, దానికి కలెక్టర్ జంగారెడ్డిగూడెం ఆర్డిఓను పిల్లలకు గార్డియన్ గా పెట్టి బ్యాంక్ అకౌంట్ కూడా ఓపెన్ చేయడం జరిగింది. దానిలో ఇప్పటివరకు 5 వేలు చొప్పున ఒకరు, 20,000 మరొకరు, 1500 ఒకరు ఈ విధంగా ప్రతి ఒక్కరూ సహాయం చేయడానికి ముందుకు వస్తూ ఉన్నారు. పిల్లలు భవిష్యత్తుకి అవసరమైన చదువుని అందించడానికి కలెక్టర్ బాధ్యత తీసుకుంటానని పిల్లలకు ఎప్పుడు ఏమి అవసరమైనా వెంటనే తనని సంప్రదించవచ్చని భరోసా కల్పించారు పిల్లల్ని పెద్ద అయిన తర్వాత ఏమవుతారు అనగా ఉదయ్ రాహుల్ అయితే పోలీస్ అవుతానని రేణుక డాక్టర్ అవుతానని చెప్పారు .వారు ఇప్పటినుంచి బాగా యాక్టివ్ గా ఉండి పౌష్టికాహారం తీసుకుంటూ,బాగా చదువుకుంటే వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి అందరూ సహకరిస్తారని వారిలో నూతన ఉత్సాహాన్ని నింపి వారికి మరింత మనోధైర్యాన్ని కల్పించి చైల్డ్ వెలేఫేర్ కమిటీ ద్వారా వారు ఎక్కడ షెల్టర్ చేస్తే అక్కడ రిహాబిలిటీ చేయమని పిడి,ఐసిడిఎస్ శారద ను ఆదేశించారు .వెంటనే వారిని అక్కడినుండి చైల్డ్ వెలేఫేర్ కమిటీ వారి ముందు హాజరు పరిచారు కమిటీ స్థానిక లైసెన్స్ పొందిన చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ నందు ఈ బాలబాలికలిద్దరికీ వసతి కల్పించారు. అక్కడే ఉండి వారు చదువు కొనసాగించడానికి వైద్యపరంగా వారికి ఏ అవసరమైన వెంటనే అటెండ్ అవ్వమని హెూం సూపరింటెండెంట్ ను అదేశించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ శారద, జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సిహెచ్ సూర్యచక్రవేణి, జంగారెడ్డిగూడెం సిడిపిఓ బ్యూలా, జంగారెడ్డిగూడెం ఏరియా జి ఎం ఎస్ కే జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ఆదివారం నుండి ఈరోజు వరకు కూడా దగ్గరుండి అమ్మలా లాలించిన స్థానిక అంగన్వాడీ టీచర్ లీలారాణి తదితరులను కలెక్టర్ అభినందించారు.

## కుటుంబానికి అండగా ఉంటాం



**కీసర పల్లె వెలుగు ఫిబ్రవరి 05:** నాగారం మన కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి 26 తారీకు రోజు భరతమాతకు హారతి అనే కార్యక్రమంలో బోటు ప్రమాదంలో మరణించినటువంటి నాగారం పురపాలక సంఘంలోని అజయ్ ఇంటికి వచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. వారి కుమారుడ్ని తీసుకురాలేను కానీ వారికి ఎటువంటి సాయం అయినా చేయడానికి ముందు ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి మాజీ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి, నాగారం మాజీ కౌన్సిలర్ బీజ్జ శ్రీనివాస్, మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా ఎన్నికైన కమిటీపై ఆరోపణలు...



ఈ వివాదంలో కొత్తగా ఎన్నికైన సొసైటీ కమిటీ పాత్రపై పాత కమిటీ సభ్యులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. "పాత కమిటీ కాలంలో ఎలాంటి సమస్యలు రాలేదని, కొత్త కమిటీ అనవసరమైన ఫిర్యాదులు హైడ్రాకు ఇచ్చి తమను ఇబ్బందులు పెడుతోందని భాదితులు ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న సొసైటీ సెక్రటరీ నాగేశ్వరావు సొసైటీ నిబంధనలకు విరుద్ధంగా కొంత స్థలాన్ని ఆక్రమించుకుని కమర్షియల్ గా వేరే వ్యక్తులకు అద్దెకు ఇచ్చిన వ్యక్తిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పరిణామాలపై బాధితులు తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేశారు. "మా హక్కులను కాపాడుకోవడానికి మేము చట్టపరంగా పోరాడతామని బాధితులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కాలనీ వాసులు, మాజీ సొసైటీ మెంబర్లు, బాధితులు తెలంగాణ ఓబీసీ సెల్ చైర్మన్ ఆవుల రాజు యాదవ్, బిజెపి నాయకులు ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సఫిలగూడ లేక్ లో గేట్ పనులను పరిశీలించిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజ్గిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 05:** సఫిలగూడ చెరువు వద్ద దాదాపు 10 లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న గేట్ మరియు ఫెన్సింగ్ పనులను మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పనులను పూర్తి చేసి లోపలకు ఆకతాయిలు రాకుండా చూడాలని, మహిళల కోసం టాయిలెట్స్ రిపేర్ చేసి పెట్టాలని, గుర్రపు డెక్క రాకుండా చెర్యలు చెప్పట్టాలని కోరారు. షీ టాయిలెట్స్, ఫాబ్రీకేటెడ్ టాయిలెట్స్ పై నిరసన. పలు చోట్ల నిరూపయోవంగా ఉన్న షీ మరియు ఫాబ్రీకేటెడ్ టాయిలెట్స్ పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. చెత్త పేరుకు పోయి, దోమలు తాండవం చేస్తున్నా మున్సిపల్ సిబ్బంది ఎం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే మరమ్మత్తు చెర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమీషనర్ కు చర వాణి ద్వారా కోరారు. ఈ కార్యక్రమం లో ఏ. ఈ నవీన్, రమేష్, రవి, చైతన్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు రాహుల్ గాంధీ,

### సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క చిత్ర పతాలకు పాలాభిషేకం.

**ములుగు జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 5పల్లె వెలుగు** ములుగు జిలా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో టపాసులు కాలుస్తూ స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళామణులు కలిసి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు బట్టి విక్రమార్క,పొన్నం ప్రభాకర్.సీతక్కకు క ృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ నాయకులు మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం బీసీల కులగణన చేసి 42 శాతం రిజర్వేషన్ కల్పించిన సందరరేగా ములుగు జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకంతో పాటు స్వీట్లు పంచుతూ సంబరాలు చేసుకున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సంబరాలలో భాగంగా ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవియాదవ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో వార్డు మెంబర్,సర్పంచ్ లను.మొదలుకొని ఎంపీటీసీ, జడ్పిటిసి,జడ్పీ చైర్మన్ లను కాంగ్రెస్ పార్టీ పక్షాన వుండి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయించి సీట్ల నన్నింటిని కైవసం చేస్తామన్నారు.రిజర్వేషన్ పై చట్టబద్ధత కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు బట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్,సీతక్కల కు క ృతజ్ఞతలు తెలిపారు



## జంప్ డిపాజిట్ స్కామ్స్ వల్ల ప్రజలు జాగ్రత్త ఉండండి

### తాడూరు మండల ఎస్సై గురు స్వామి



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి పల్లె వెలుగు 05:** జంప్ డిపాజిట్ స్కామ్స్, వల్ల జాగ్రత్త ఉండాలనీ తాడూరు మండల ఎస్సై గురు స్వామి. అన్నారు. తాడూరు మండల ప్రజలకు సూచనలు సలహాలు చేశారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ. మోసం జరిగే విధానం

్ఎ ఎవరైనా పొరపాటున మీ ఫోన్ పే గూగుల్ పే లో కొంత డబ్బు బదిలీ చేశాం అని క్లెయిమ్ చేస్తూ మీకు కాల్ చేస్తారు, కానీ అవి పొరపాటున వచ్చినవి కాదు. ఈ స్కామ్లో సైబర్ మోసగాళ్ళు ముందుగా యూపీఐ ద్వారా బాధితుల బ్యాంకు ఖాతాలో చిన్న మొత్తాన్ని జమ చేస్తారు. దీని తర్వాత వారు ఫోన్ చేసి పొరపాటున ఈ యూపీఐ నంబరు అమౌంట్ వచ్చిందని, ఆ మొత్తాన్ని తిరిగి పంపాలని అభ్యర్థిస్తుంటారు. వెంటనే బాధితులు తమ ఖాతాకు డబ్బు వచ్చిందో లేదు తెలుసుకునేందుకు తరచుగా యు పి ఐ యాప్ని తెరిచి, వారి బ్యాలెన్స్ని తనిఖీ చేయడానికి పిన్ ని నమోదు చేస్తారు. నిజానికి సైబర్ మోసగాళ్లు మనకు పంపేది ఉపసంహరణ రిక్వెస్ట్. తొందరపడి యూపీఐ పిన్ ఎంటర్ చేస్తే మీ అకౌంట్లో ఉన్న డబ్బంతా నేరగాళ్లకు వెళ్లిపోతుంది. తక్కువ మొత్తం లో ఎరవేసి, ఎక్కువ మొత్తం లో డబ్బు కాజేసే మోసం ఇది.

**జాగ్రత్త సూచనలు :** గుర్తు తెలియని వ్యక్తుల నుంచి డబ్బులు వస్తే జాగ్రత్త. వెంటనే బ్యాలెన్స్ చెక్ చేసుకోవద్దు. వారి నుంచి వచ్చే మెసేజ్లకు స్పందించొద్దు. పొరపాటున డబ్బులు పడ్డాయని ఎవరైనా కాల్ చేస్తే స్పందించొద్దు. వెంటనే ఆ నెంబర్ ని బ్లాక్ చేయండి. బ్యాలెన్స్ని వెంటనే చెక్ చేయాల్సిన అవసరం ఉంటే, ఉద్దేశపూర్వకంగా తప్పు పిన్ని నమోదు చేయండి. ఇలా చేయడం ద్వారా ఏదైనా పెండింగ్ అభ్యర్థన తిరస్కరించబడుతుంది.

## శ్రీశైలంలో విద్యుత్ షాక్తో వ్యక్తి మ ృతి




**శ్రీశైలం ఫిబ్రవరి 5 పల్లె వెలుగు** శ్రీశైలంలో బుధవారం విషాద ఘటన చోటుచేసుకుంది. విద్యుత్ షాక్తో వ్యక్తి మ ృతిచెందాడు. శివరాత్రి మహోత్సవ ఏర్పాట్లలో భాగంగా శ్రీశైలంలో కొంతమంది వర్కర్లతో విద్యుత్ లైన్ పనులు చేయిస్తున్నారు. ఈ క్రమంలో కరెంటు స్తంభం ఎక్కి లైన్లు తనిఖీ చేస్తుండగా గద్వాల జిల్లా రామాపురం గ్రామానికి చెందిన క ృష? షాక్కు గురై తీగలపై వాలిపోయాడు. క ృష?ను దేవస్థానం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మ ృతి చెందాడు.

## అభిమానం రక్త బంధమై..

### షబ్బీర్ గబ్బర్ సింగ్ పుట్టినరోజు సందరరేగా మురళి తన రక్తంతో పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని అహుమతిగా అందజేశారు



**నంద్యాల ఫిబ్రవరి 5పల్లె వెలుగు వ్యవసాయ రిపోర్టర్:–** అభిమానం రక్తం బంధమైంది.. తనకు ఎంతో ఇష్టమైన హీరో.. జనసేన పార్టీ నేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అంటే మురళీకి అభిమానం. జనసేన పార్టీకి సీనియర్ నాయకులు షబ్బీర్ గబ్బర్ సింగ్ పుట్టినరోజు సందరరేగా తన రక్తంతో తన హీరో చిత్రాన్ని చిత్రీక రించి బహుమతిగా ఇచ్చిన తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఆయన అభిమానం చూసిన షబ్బీర్ గబ్బర్ సింగ్ ఎంతో సంతోషించారు.






జైశ్రీరామ్ ఈరోజు గోవిందపల్లి గ్రామంలోని గోవిందానంద ఆశ్రమంలో ఈనెల 16వ తేదీ ఆదివారం నాడు సిరివెళ్ల ప్రఖండ స్థాయి కార్యకర్తల పరిచయ అభ్యాస వర్గ కార్యక్రమం ఏర్పాటు గురించి బాధ్యత గల కార్యకర్తలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అలాగే వచ్చేనెల అనగా మార్చి 17వ తేదీ నుండి 24వ తేదీ వరకు గోవింద పల్లె గ్రామంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగే శ్రీరామ నామ జప సాప్తాహ కార్యక్రమం కు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు శ్రీ బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి గారు ,జిల్లా కార్యదర్శి కిషోర్ కుమార్ గారు, విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు వైవి రామయ్య గారు, బజరంగ్దళ్ నంద్యాల జిల్లా సంయోజక్ భోగి రెడ్డి నాగిరెడ్డి గారు, సహ సంయోజక్ కమతం రాజశేఖర్ రెడ్డి గారు ,మహానంది కండ కార్యవాహ శ్రీ కాశయ్య గారు ,విశ్వహిందూ పరిషత్ జిల్లా సత్సంగ్ ప్రముఖ సత్యనారాయణ గారు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ కనిగిరి వెంకటేశ్వర స్వామి వారి రథోత్సవ వేడుకలో పాల్గొన్న మందముల పరమేశ్వర్ రెడ్డి



**పల్లె వెలుగు హైదరాబాద్ ఉప్పల్ ఫిబ్రవరి 05:** ఉప్పల్ స్వరూప్ నగర్ లో శ్రీ శ్రీ శ్రీ కణిగిరి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందరరేగా బుధవారం రథోత్సవ వేడుక సాయంత్రం అంగ రంగ వైభవంగా,కన్నుల పండుగగా జరిగింది. స్వామి వారి రథోత్సవ వేడుకకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం పరమేశ్వర్ రెడ్డి భక్తులందరికీ అభివాదం చేస్తూ.. భక్తులతో కలిసి నడుస్తూ స్వామి వారి రథోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త శ్రీనివాస్ శర్మ ,ప్రధాన అర్చకులు వెంకట చారి ,శ్రీనివాస్ చారి ,మోదుగు శేఖర్ రెడ్డి ,మోదుగు మోహన్ రెడ్డి ,చారి ,మధుకర్ రెడ్డి పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,పసునూరి శ్రీనివాస్ రెడ్డి ,ఆనంద్ ప్రభు ,బీమా నాయక్ నర్సయ్య గారు,సల్ల ప్రభాకర్ గౌడ్ ,కే వెంకటేష్ ,రాకేష్ ,విప్లవ్ రెడ్డి ,యది రెడ్డి ,అంజయ్య గౌడ్ ,సంతోష్ ,ప్రభాకర్ ,మల్లేష్ ,అశోక్ రెడ్డి పాల్గొన్నారు.



## వర్కింగ్ జర్నలిస్ట్స్ అఫ్ ఇండియా మేడిపల్లి మండల కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడిగా కూరెళ్ల ఉపేందర్ ప్రధాన కార్యదర్శిగా వావిలాల చంద్రశేఖర్

**మేడ్చల్ నియోజకవర్గం పల్లె వెలుగు ఫిబ్రవరి 05:** వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) మేడిపల్లి మండల అడహాక్ కమిటీ కార్యవర్గాన్ని ప్రకటించారు. బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు కరుణాకర్, రాష్ట్ర కార్యదర్శి ప్రమోద్ కుమార్ తదితరుల పర్యవేక్షణలో మేడిపల్లి మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యుల ఏకాభిప్రాయం మేరకు మేడిపల్లి మండల అధ్యక్షుడిగా కూరెళ్ళ ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా వావిలాల చంద్రశేఖర్, కోశాధికారిగ శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వీరితో పాటు ఉపాధ్యక్షులుగా చంద్ర శేఖర్, సురేష్ చౌదరి, సంయుక్త కార్యదర్శిగా నందీశ్వర్,కార్యనిర్వాహక కార్యదర్శిగా వెంకన్న ఎన్నికయ్యారు. శంకరాచారి,ప్రవీణ్,నరేందర్, కిరణ్ నాయక్, ఎంఎస్ జార్జ్, ప్రకాష్, రత్నకుమార్,దీపక్, క ృష?, ఎల్లేష్ తదితరులు ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని అభినందించిన రాష్ట్ర కమిటీ ప్రతినిధులు వారిని ఘనంగా సన్మానించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com